ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5



అనకాపల్లి

జిల్లా వార్తలు

సోమవారం 23 సెప్టెంబరు 2024

స్వర్ణోత్సవ సంబరం

విశాఖ తుఫాన్ హెచ్చరిక కేంద్రానికి 50 వసంతాలు పూర్తి



7లో

స్మార్ట్ టౌన్‌షిప్ ప్రాజెక్టుకు కదలిక

గత వైసీపీ ప్రభుత్వంలో నిలిచిన పనులు

- కూటమి ప్రభుత్వ నిర్ణయంతో పునఃప్రారంభం
- అడ్డూరులో జోరుగా పార్కులు, డ్రైనేజీల నిర్మాణం



అడ్డూరు వద్ద చేపట్టిన స్మార్ట్ టౌన్‌షిప్ ప్రాజెక్టు

చోడవరం, సెప్టెంబరు 22:

మధ్యతరగతి ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు స్మార్ట్ టౌన్‌షిప్ ప్రాజెక్టులను కొనసాగించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ఈ పనులకు కదలిక వచ్చింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన హౌసింగ్ ప్రాజెక్టుల్లో ఇప్పుడు పనులు పునఃప్రారంభమయ్యాయి.

గత వైసీపీ ప్రభుత్వం ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో ఇళ్ల స్థలాలు విక్రయించనున్నట్టు ఎన్నికల ముందు ఆర్భాటంగా ప్రకటించి ఉమ్మడి విశాఖ జిల్లాలో వీఎంఆర్‌డీఏ పరిధిలో పలు చోట్ల స్మార్ట్ టౌన్‌షిప్‌ల పేరిట హౌసింగ్ ప్రాజెక్టులు ప్రారంభించిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగానే మండలంలోని చోడవరం- విశాఖపట్నం మార్గం అడ్డూరుకు సమీపంలో సుమారు 40 ఎకరాల విస్తీర్ణంలో ఎంఐజీ ప్రాజెక్టుకు స్థలాన్ని 2022లో ఎంపిక చేసింది. అయితే ఈ ప్రాజెక్టుకు ఇటు ఉద్యోగులతో పాటు, అటు మధ్యతరగతి వర్గాల నుంచి కూడా స్పందన లేకపోవడంతో ఈ ప్రాజెక్టు పనులను నిర్లక్ష్యం చేసింది. స్మార్ట్ టౌన్‌షిప్ ప్రాజెక్టు పనులకు సంబంధించి భూమి చదును చేయడం, ఒకటి, రెండు రోడ్లు వేయడం మినహా పెద్దగా పనులు సాగలేదు. ఒక విధంగా గత ప్రభుత్వం ఈ హౌసింగ్ ప్రాజెక్టు పనులను అటకెక్కించింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎంఐజీ ప్రాజెక్టులో తిరిగి పనులు ఊపందుకున్నాయి. ప్రస్తుతం అడ్డూరు వద్ద చేపట్టిన స్మార్ట్ టౌన్‌షిప్ ప్రాజెక్టులో ప్లాట్ల మధ్య సీసీ డ్రైనేజీల నిర్మాణంతో పాటు అంతర్గత రోడ్లు, పార్కులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు సాగుతున్నాయి. ఈ ఎంఐజీ ప్రాజెక్టులో మొత్తం 165 ప్లాట్లు వేశారు. ఇందులో 240 గజాల ప్లాట్లు 44, రెండు వందల గజాల ప్లాట్లు 42, 140 గజాల ప్లాట్లు 60 తో పాటు మరో 19 ప్లాట్లు వివిధ సైజుల్లో వేశారు. ముందుగా ప్రాజెక్టులో పార్కులు, డ్రైనేజీల నిర్మాణ పనులు చేపడుతున్నారు. పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించిన తరువాత ఈ ప్లాట్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.



ప్రాజెక్టులో డ్రైనేజీ నిర్మాణ పనులు జరుగుతున్న దృశ్యం

బదిలీల జాతర

ప్రభుత్వ శాఖల్లో పలువురికి స్థానచలనం

- జడ్పీ సీఈవోగా నారాయణమూర్తి
- డ్వామా పీడీగా పూర్ణిమాదేవి
- విశాఖ జిల్లా నుంచి ఇతర జిల్లాలకు తొమ్మిది మంది ఎంపీడీవోలు
- ఇతర జిల్లాల నుంచి 8 మంది రాక
- విశాఖకు నలుగురు తహసీల్దార్లు



జడ్పీ కార్యాలయం

విశాఖపట్నం, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి):

పలు ప్రభుత్వ శాఖలలో బదిలీల ప్రక్రియ పూర్తయింది. పలువురు జిల్లాస్థాయి అధికారులు ఇక్కడి నుంచి బదిలీ కాగా, మరికొందరు ఇతర జిల్లాల నుంచి వచ్చారు. జిల్లాలో కీలకమైన జడ్పీ సీఈవో, డిప్యూటీ సీఈవో, డ్వామా పీడీ తదితర అధికారులగా కొత్త వారికి పోస్టింగ్ ఇచ్చారు. ఖాళీగా ఉన్న విశాఖపట్నం జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా కాకినాడ డీఎల్‌డీవో పి.నారాయణమూర్తిని నియమించారు. డిప్యూటీ సీఈవో డి.సత్యనారాయణను శ్రీకాకుళం జిల్లాపరిషత్ డిప్యూటీ సీఈవోగా బదిలీచేసి ఆయన స్థానంలో విజయనగరం డీఎల్‌డీవో కె.రాజ్‌కుమార్ నియమించారు. విశాఖపట్నం డ్వామా పీడీ ఇ.సందీప్‌ను విజయనగరం డ్వామా పీడీగా బదిలీచేసి ఆయన స్థానంలో విశాఖ డీఎల్‌డీవో ఆర్.పూర్ణిమాదేవిని నియమించారు.

ఇంకా అనకాపల్లి డ్వామా పీడీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. జిల్లా పంచాయతీ అధికారిగా ఇప్పటివరకు ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావుకు పూర్తి బాధ్యతలు అప్పగించారు. పంచాయతీరాజ్ ఇన్‌చార్జి ఎస్ఈగా కొనసాగుతున్న బి.శ్రీనివాసరావుకు పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు విడుదలయ్యాయి.

తొమ్మిది మంది ఎంపీడీవోలు ఇతర జిల్లాలకు..

ఇదిలావుండగా ఉమ్మడి విశాఖ జిల్లాలో పనిచేస్తున్న తొమ్మిది మంది ఎంపీడీవోలను ఇతర జిల్లాలకు కేటాయించగా, ఇతర జిల్లాల నుంచి ఎనిమిది మంది ఇక్కడికి వస్తున్నారు. విశాఖపట్నం నుంచి తూర్పుగోదావరికి వి.శ్రీనివాస్, కె.సాయినవీన్, పశ్చిమగోదావరికి ఆర్.లోహిత జయసాగర్, కె.కిరణ్‌కుమార్, కృష్ణా జిల్లాకు సీహెచ్.వెంకటేష్, విగ్గీస్ బక్కా, శ్రీకాకుళం జిల్లాకు ఎం.మన్మథరావు, కె.అప్పలనాయుడు, ఆర్.వెంకటరావులను బదిలీ చేశారు. పశ్చిమగోదావరి నుంచి జె.తేజరత్నం, పి.పద్మజ, విజయనగరం జిల్లా నుంచి పీవీఎన్ ఆంజనేయులు, కృష్ణా జిల్లా నుంచి వీఎస్ నాగేశ్వరరావు, ఎం.సాయిహర్ష, తూర్పుగోదావరి నుంచి కె.అప్పారావు, ఎం. ప్రేమసాగర్, కేవీ.ప్రసాద్ ఉమ్మడి విశాఖ జిల్లాకు రానున్నారు.జోన్ -1 పరిధిలో పలువురు తహసీల్దార్లను అంతర జిల్లా బదిలీ చేశారు. పార్వతీపురం మన్యం నుంచి డి.రవి. ఎం.భుజంగరావు, శ్రీకాకుళం నుంచి పి.అమలను విశాఖపట్నం జిల్లాకు బదిలీ చేశారు. విశాఖపట్నం నుంచి కె.జయను విజయనగరం జిల్లాకు బదిలీ చేశారు. జిల్లాకు వచ్చిన ముగ్గురు తహసీల్దార్లకు కలెక్టర్ పోస్టింగ్స్ ఇవ్వనున్నారు.

ఏడుగురు సబ్ రిజిస్ట్రార్‌లకు స్థాన చలనం

స్టాంపులు, రిజిస్ట్రేషన్‌శాఖలో సబ్ రిజిస్ట్రార్ల బదిలీల ప్రక్రియ జరిగింది. నగరంలోని డీఐజీ కార్యాలయంలో ఆదివారం విశాఖ డీఐజీ బాలకృష్ణ, విజయనగరం డీఐజీ నాగలక్ష్మి సబ్ రిజిస్ట్రార్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. విజయవాడ నుంచి వచ్చిన జాయింట్ ఐజీ సరోజ ప్రక్రియను పర్యవేక్షించారు. నగరంలో ని కీలకమైన స్థానాల కోసం పలువురు సబ్‌రిజిస్ట్రార్లు మంత్రులు, ఎమ్మెల్యేల ద్వారా సిఫారసు చేయించుకున్నారు. అయితే బదిలీలు పూర్తి పారదర్శకంగా నిర్వహించాలన్న ప్రభుత్వ ఆదేశాలను కచ్చితంగా అమలుచేశామని అధికారులు తెలిపారు. సీనియారిటీ, సర్వీస్ ప్రకారం వచ్చిన మార్కుల ఆధారంగా మాత్రమే సబ్ రిజిస్ట్రార్లకు కోరుకున్న స్థానాలను కేటాయించారు. విజయవాడ ఐజీ కార్యాలయంలో పని చేస్తున్న సంజీవయ్య సూపర్‌బజార్ కార్యాలయంలో జాయింట్-1 స్థానం కోరుకున్నారు. శ్రీకాకుళం జిల్లా హిరమండలంలో పనిచేస్తున్న చక్రపాణి మధురవాడ కార్యాలయాన్ని ఎంపిక చేసుకున్నారు. నర్సీపట్నంలో పనిచేస్తున్న హర్షవర్ధన్‌రెడ్డి భీమిలి, కొత్తవలసలో పనిచేస్తున్న తారకేశ్ గాజువాక, విజయనగరం జిల్లా భోగాపురంలో

... మిగతా 8వ పేజీలో

జిల్లా అటవీ అధికారిగా శామ్యూల్

నర్సీపట్నం, సెప్టెంబరు 22: జిల్లా అటవీ శాఖ అధికారిగా ఎం.శామ్యూల్ నియమితులయ్యారు. ఇక్కడ డీఎఫ్‌వోగా పనిచేస్తున్న ఆర్.జగన్నాథ్ సింగ్‌ని బదిలీ చేస్తూ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు ఇచ్చారు. ఈయన నెల్లూరు ఏపీఎఫ్‌డీసీ రీజనల్ మేనేజర్‌గా పని చేస్తూ గత ఏడాది డిసెంబరు 26న జిల్లా అటవీ అధికారిగా వచ్చారు. తాజాగా ఆయన స్థానంలో పీసీసీఎఫ్ కార్యాలయంలో డిప్యూటీ కన్జర్వేటర్‌గా పని చేస్తున్న ఎం.శామ్యూల్‌ని అనకాపల్లి జిల్లా అటవీ అధికారిగా బదిలీ చేశారు.



శామ్యూల్

అటవీ రేంజ్ అధికారుల బదిలీ

జిల్లాలో కృష్ణాదేవిపేట, ఎలమంచిలి, చోడవరం రేంజ్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. కృష్ణాదేవిపేట రేంజ్ అధికారి ఎస్.వెంకట్రావును సీలేరుకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో సీలేరు రేంజ్ అధికారి కె.శ్రీనివాసరావును నియమించారు. ఎలమంచిలి రేంజ్ అధికారి వి. లావణ్యను పాడేరుకు బదిలీ చేశారు. ఆమె స్థానంలో చోడవరం రేంజ్ అధికారి బి.గౌరేసును నియమించారు. చోడవరం రేంజ్ అధికారిగా ఎవరినీ నియమించలేదు.

16 మంది తహసీల్దార్లకు పోస్టింగ్స్

... వార్త 8వ పేజీలో

తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి దారుణం

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

- టీటీడీ మాజీ చైర్మన్ పప్పల చలపతిరావు డిమాండ్



మాట్లాడుతున్న పప్పల చలపతిరావు

ఎలమంచిలి, సెప్టెంబరు 22: పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడకం దారుణమని, ఈ వ్యవహారంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని టీటీడీ మాజీ చైర్మన్ పప్పల చలపతిరావు డిమాండ్ చేశారు. ఆదివారం ఎలమంచిలిలోని టీడీపీ ప్రాంతీయ కార్యాలయంలో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో దేవాలయాలపై నిర్లక్ష్య వైఖరికి ఇది నిదర్శన మన్నారు. కొన్ని చోట్ల విగ్రహాలు పడగొట్టడం, కొన్ని రథాల గుర్రాలను మాయం చేయడం వంటి ఎన్నో సంఘటనలు చోటుచేసుకున్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. దాని తాలూకా వైఫల్యమే ఇందుకు కారణంగా చెప్పవచ్చన్నారు. దేశంలోనే అత్యున్నతమైన ల్యాబ్‌లో పరీక్షలు నిర్వహించిన తరువాతే తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి వాడినట్టు వెల్లడైందన్నారు. అలాంటిదేమీ జరగలేదని గత పాలకులు నోటి మాటగా చెప్పడం సరైంది కాదన్నారు. దీనిపై కొన్ని సంస్థలతో విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

యథేచ్ఛగా ఇసుక అక్రమ తవ్వకాలు

వైసీపీ, టీడీపీ నాయకులు కలిసి దందా సాగిస్తున్నారని ఆరోపణలు

- నది ఒడ్డున తవ్వి తరలించేస్తున్నా పట్టించుకోని అధికారులు

మాకవరపాలెం, సెప్టెంబరు 22:

మండలంలో ఇసుక అక్రమ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. వైసీపీ, టీడీపీ నాయకులు సిండికేట్‌గా మారి దందా సాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నది ఒడ్డున దర్జాగా పట్టపగలే ఇసుక తవ్వి తరలిం చేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



సర్పానదికి ఆనుకొని ఇసుక తవ్వకాలు జరిపిన దృశ్యం



తవ్వకాల కోసం నదిని ఆనుకుని వేసిన మట్టి రోడ్డు

మండలంలోని మాకవరపాలెం, కొండలఅగ్రహారం, బీఎస్‌పేట, జంగాలపల్లి, రాజుపేట, గిడుతూరు, బూరుగుపాలెం, తాడపాల గ్రామాల్లో ఇసుక అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. మాకవరపాలెంలో సర్పానది వంతెనకు 50 మీటర్ల దూరంలో నది ఒడ్డున జిరాయితీ భూములను కొనుగోలు చేసి అక్కడ తవ్వకాలు సాగిస్తున్నారు. నది గట్టును తవ్వి మట్టి దారి వేశారు. జిరాయితీ భూములతో పాటు నది గట్టులో ఉన్న ఇసుకను తవ్వి అమ్మకాలు సాగిస్తున్నారు. ఇందులో భాగంగా శెట్టిపాలెం గ్రామానికి చెందిన అల్లు రామునాయుడు అనే రైతుకు సర్పానది ఒడ్డున ఉన్న భూమి గట్టును పూర్తిగా తవ్వేయడంతో ఆ రైతు పోలీసులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. అలాగే బీఎస్‌పేట గ్రామంలో ఓ వైసీపీ నాయకుడు నది ఒడ్డున ఉన్న భూమిని కొనుగోలు అందులో ఇసుక తవ్వకాలు జరిపి ట్రైరుబండి లోడు వెయ్యి రూపాయలు చొప్పున విక్రయిస్తున్నారు. దర్జాగా పట్టపగలే ఇసుకను తరలిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ తవ్వకాలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

చెర్లోపాలెంలో అభివృద్ధి పనులకు రూ.6 కోట్లు మంజూరు

- అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీకి ఎక్కువ మెజారిటీ ఇచ్చిన పంచాయతీలకు ప్రాధాన్యం
- స్పీకర్ అయ్యన్నపాత్రుడు



మాట్లాడుతున్న అయ్యన్నపాత్రుడు

నాతవరం, సెప్టెంబరు 22: అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీకి ఎక్కువ మెజారిటీ వచ్చిన పంచాయతీలకు ఎక్కువ నిధులు మంజూరు చేస్తానని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఆదివారం నాతవరం మండలం చెర్లోపాలెం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో చెర్లోపాలెం పంచాయతీ నుంచి తనకు భారీ మెజారిటీ వచ్చిందన్నారు. అందువల్లే చెర్లోపాలెం గ్రామం మొత్తానికి డ్రైనేజీలు, శ్మశానవాటిక అభివృద్ధి, ఇతర పనులకు రూ.6 కోట్లు మంజూరు చేశానని, త్వరలోనే ఈ పనులు ప్రారంభమవుతాయన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో చెర్లోపాలెం లాంటి కొన్ని పంచాయతీలలో తనకు భారీ మెజారిటీ రావడం వల్లే తాను శాసనసభ స్పీకర్ అయ్యే అవకాశం వచ్చిందన్నారు. అలాగే తక్కువ మెజారిటీ వచ్చిన పంచాయతీలకు అభివృద్ధి పనుల్లో రెండో ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో వేల కోట్ల రూపాయలు అప్పులు చేసిందని, కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆ అప్పులు తీరుస్తూ ఈ వంద రోజుల్లో ఎన్నో సంక్షేమ పనులు చేస్తున్నారన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో టీడీపీ నాయకులు గ్రామంలో కలిసి కట్టుగా ఉండి గ్రామానికి ఏయే అభివృద్ధి పనులు కావాలో తన దృష్టికి తీసుకువస్తే నిధులు మంజూరు చేస్తానన్నారు. అయితే గంజాయి కేసులో పట్టుబడ్డ వారిని విడిపించమని సిఫారసులు చేయడం, ఒకరిపై మరొకరు ఫిర్యాదులు చేసుకోవడం వంటివి చేస్తే ఊరుకోనని హెచ్చరించారు. వచ్చే దీపావళి పండగకు ఎన్నికల హామీలో భాగంగా మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇవ్వనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్‌చార్జి రాజాన వీరసూర్యచంద్ర, నర్సీపట్నం ఆర్‌డీవో జయరాం, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కరక సత్యనారాయణ, టీడీపీ మండల అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, తహసీల్దార్ శ్రీనువాసునాయుడు, ఎంపీడీవో హనుమంతరావు, ఏవో పి.పార్థసారధి, మాజీ ఎంపీపీలు ఎస్. విజయ్‌కుమార్, సింగంపల్లి సన్యాసిదేముడు తదితరులు పాల్గొన్నారు.

ఏయూలో డిజీ లాకర్

1996 నుంచి విద్యార్థులకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు డిజిటలీకరణ

- అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ (ఏబీసీ)లో విద్యార్థులకు ప్రత్యేకంగా అకౌంట్
- అందులోనే సర్టిఫికెట్లు నిక్షిప్తం



విశాఖపట్నం, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా పేపర్ లెస్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగానే అనేక విభాగాల్లో డిజి లాకర్ సిస్టమ్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఈ క్రమంలో ఏయూ అధికారులు విద్యార్థుల ధ్రువపత్రాలను డిజిటలైజ్ చేసే పనిని ప్రారంభించారు. 1996 నుంచి 2023 వరకు వర్సిటీలో చదువుకున్న విద్యార్థులకు సంబంధించిన సుమారు 23 లక్షల ధ్రువపత్రాలను డిజిటలైజ్ చేసే బాధ్యతను ఒక సంస్థకు అప్పగించారు. ప్రస్తుతం ఈ ప్రక్రియ శరవేగంగా సాగుతోంది. డిజిటలైజ్ చేయిస్తున్న ధ్రువపత్రాలకు సంబంధించిన విద్యార్థులకు ప్రత్యేకంగా అకౌంట్‌ను ఇవ్వనున్నారు. అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్‌లో విద్యార్థులకు అకౌంట్ క్రియేట్ చేస్తారు. అందులో విద్యార్థులకు సంబంధించిన సర్టిఫికెట్స్ స్టోర్ చేసి ఉంటాయి. విద్యార్థులకు అందించిన

... మిగతా 8వ పేజీలో

ఉపాధి పనుల్లో అక్రమాలు

పనులకు వెళ్లకపోయినా కొందరికి మస్తర్లు

- రూ.98 వేల నిధులు పక్కదారి
- సామాజిక తనిఖీల్లో వెల్లడి



సామాజిక తనిఖీ గ్రామసభలో వివరాలను వెల్లడిస్తున్న డీఆర్పీ గుంప స్వామి

రోలుగుంట, సెప్టెంబరు 22: మండలంలోని కొండపాలెంలో 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు జరిగిన ఉపాధి పనుల్లో పలు అవకతవకలు చోటుచేసుకున్నాయి. గత వారం రోజులుగా నిర్వహించిన సామాజిక తనిఖీల్లో అవకతవకలు బయటపడ్డాయని డీఆర్పీ గుంప స్వామి తెలిపారు. ఆదివారం నిర్వహించిన గ్రామసభలో దీని వివరాలు వెల్లడించారు. గ్రామంలో పూర్తి స్థాయిలో జాబ్ కార్డులు అప్‌డేట్ చేయలేదని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ రమణ ఉపాధి పనులకు వెళ్లకపోయినా తమ పేర్ల మీద మస్తర్లు వేసి పేమెంట్లు చేసుకున్నారని పలువురు గ్రామసభకు వచ్చి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన పోతు గణేశ్ ఉపాధి పనులకు వెళ్లకపోయినా 13 రోజులు పని దినాలు కల్పించి రూ.3,528లు పేమెంట్స్ చేసినట్టు చూపించారు. అలాగే మండపల్లి పూర్ణకు 35 రోజుల పాటు మస్తర్లు వేసి రూ.9,437లు తీసుకున్నారు. తాను అసలు పనికి వెళ్లలేదని గ్రామ సభలో ఆమె తెలిపారు. అలాగే బంటు నాయుడుబాబు పనికి వెళ్లకపోయినా రూ.6,115లు చెల్లించినట్టు చూపించడంతో ఆయన ఫిర్యాదు చేశారు. కర్రి శ్రీనివాసరావు, అతని కుమారుడు లోకేశ్‌లు పనికి వెళ్లకుండానే 93 రోజులు మస్తర్లు వేసి రూ.24,972లు చెల్లించినట్టు చూపినట్టు తనిఖీల్లో గుర్తించారు. బంటు శివ, అతని తండ్రి పరదేశు, తల్లి లక్ష్మిల పేర్ల మీద 66 రోజులు మస్తర్లు వేసి రూ.17,597లు చెల్లించినట్టు చూపించారు. వీరు తాము ఉపాధి పనులకు వెళ్లలేదని గ్రామ సభలో తెలిపారు. సుమారు రూ.98 వేల నిధులు పక్కదారి పట్టినట్టు గుర్తించామని డీఆర్పీ తెలిపారు. ఈ సామాజిక తనిఖీల నివేదికను డ్వామా పీడీకి అందజేస్తామని చెప్పారు. ఈ గ్రామ సభలో ఏపీవో సూర్యమణి, సర్పంచ్ బంటు లక్ష్మి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

క్రైం... crime news

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

నక్కపల్లి, సెప్టెంబరు 22: మండలంలోని ఉద్దండపురం హైవేపై శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి మృతి చెందినట్టు సీఐ కుమారస్వామి చెప్పారు. ఉద్దండపురానికి చెందిన ఆవాల దుర్గారావు (27) శనివారం అర్ధరాత్రి రోడ్డు దాటుతుండగా.. అడ్డరోడ్డు నుంచి తుని వైపు వెళుతున్న కారు ఢీకొన్నట్టు సీఐ చెప్పారు. తీవ్రంగా గాయపడి అపస్మారకస్థితిలో ఉన్న దుర్గారావును తుని ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లగా, మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారని చెప్పారు. అందిన ఫిర్యాదు మేరకు హెచ్‌సీ వెంకట్రావ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని మహిళ మృతి

అనకాపల్లి టౌన్, సెప్టెంబరు 22: స్థానిక దేమునిగుమ్మం వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని మహిళ మృతి చెందినట్టు పట్టణ సీఐ టీవీ విజయ్‌కుమార్ తెలిపారు. అర్ధరాత్రి సమాచారం అందడంతో ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు ఉండకుండా వెనువెంటనే సిబ్బందితో మృతదేహాన్ని ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించి పోస్టుమార్టం గదిలో భద్రపరిచామన్నారు. మృతురాలు వయసు 60 ఏళ్లు ఉండొచ్చనని, భిక్షగత్తెగా అనుమానంగా ఉందన్నారు. ఎవరైనా గుర్తిస్తే పట్టణ పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందివ్వాలని కోరారు.

కొప్పాక ఏలేరు కెనాల్‌లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

కొత్తూరు, సెప్టెంబరు 22 : మండలంలోని కొప్పాక వద్ద ఏలేరు కెనాల్ నాగమ్మ బ్రిడ్జి వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని అనకాపల్లి రూరల్ ఎస్ఐ సత్యనారాయణ ఆదివారం తెలిపారు. సుమారు 45 ఏళ్ళ వయస్సు ఉంటుందని ఎరుపు, తెలుపు రంగులతో కూడిన చొక్కా, నలుపు రంగు జీన్ ప్యాంటు ధరించాడన్నారు. కాగా మృతదేహాన్ని గుర్తు పట్టలేనంతగా ఉందని, కేవలం అతను ధరించిన దుస్తులు ఆధారంగా ఎవరైనా గుర్తిస్తే అనకాపల్లి రూరల్ ఎస్ఐ 9440796085, 9440796075 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు. కాగా సంఘటనా స్థలాన్ని అనకాపల్లి రూరల్ సీఐ అశోక్ కుమార్ పరిశీలించి, మృతుడు వివరాలపై ఆరా తీశారు.

1500 లీటర్ల బెల్లం పులుసు ధ్వంసం

కోటవురట్ల, సెప్టెంబరు 22: మండలంలోని బాపిరాజుకొత్తపల్లి గ్రామంలోని సారా బట్టీలపై ఆదివారం తెల్లవారుజామున పోలీసులు దాడి చేసి 1500 లీటర్ల బెల్లం పులుసు స్వాధీనం చేసుకొని ధ్వంసం చేశారు. బాపిరాజు కొత్తపల్లి గ్రామ శివారుల్లో జీడిమామిడితోటల్లో సారా తయారీ చేస్తున్నారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు కోటవురట్ల ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం తెల్లవారుజామున స్థావరాలపై పోలీసులు దాడి చేశారు. ఈ సందర్భంగా సారా తయారీకి సిద్ధంగా ఐదు డ్రమ్ముల్లో ఉన్న 1500 లీటర్ల బెల్లం పులుసును ధ్వంసం చేశారు.

షెడ్డు పైనుంచి జారిపడి కార్మికుడికి గాయాలు

పరవాడ, సెప్టెంబరు 22 : నిర్మాణంలో ఉన్న షెడ్డు పైనుంచి కాలుజారి పడిపోవడంతో కాంట్రాక్టు కార్మికుడు గాయాలపాలయ్యాడు. ఫార్మాసిటీలోని కెమిక డ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి పరవాడ సీఐ జి. మల్లికార్జునరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కెమిక డ్రగ్స్ పరిశ్రమ లోపల వేర్‌హౌస్ నిర్మాణ పనులను పశ్చిమ బెంగాల్ కార్మికులు చేస్తున్నారు.

శనివారం సాయంత్రం పనులు జరుగుతుండగా హాయిల్‌షేక్ (21) అనే కార్మికుడు షెడ్డుపై సిమెంట్ రేకులు వేస్తుండగా ప్రమాదవశాత్తూ కాలు జారి కింద పడిపోయాడు. దీంతో కాలుకు, తలకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే తోటి కార్మికులు అతన్ని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తహసీల్దార్ హత్య కేసులో నిందితుడి అరెస్టు

విశాఖపట్నం, సెప్టెంబరు 22 : విశాఖ రూరల్ తహసీల్దార్ రమణయ్య హత్య కేసులో నిందితుడు మురారి సుబ్రహ్మణ్య గంగారావును పీఎంపాలెం పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కి తరలించారు. మురారి తొలుత బెయిల్ పొందాడు. బెయిల్ రద్దయిన తరువాత ఎటువంటి సమాచారం లేకుండా నగరం విడిచి పారిపోయాడు. దీంతో కోర్టు అతనిపై నాన్ బెయిల్‌బుల్ అరెస్టు వారెంట్ జారీ చేసింది. ఈమేరకు పోలీసులు ముద్దాయి కదలికలపై నిఘా పెట్టి విజయవాడలో ఆదివారం పట్టుకున్నారు. వెంటనే మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించారు.

నేటి పెన్షన్ వెరిఫికేషన్ రద్దు

కొత్తూరు, సెప్టెంబరు 22: ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వెరిఫికేషన్ కార్యక్రమం రద్దు చేశామని ఎన్టీఆర్ ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వచ్ఛ హీ సేవా కార్యక్రమం వల్ల ఈ కార్యక్రమాన్ని రద్దు చేశామని తెలిపారు. మంగళవారం రీ షెడ్యూలు చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 24న రావికమతం, రోలుగుంట, మాడుగుల, 25న దేవరాపల్లి, బుచ్చెయ్యపేట, చీడికాడ, 26న ఎస్.రాయవరం, మాకవరపాలెం, చీడికాడ ప్రాంతాలకు జరుగుతుందని ఆయన తెలిపారు.

సింహాచలం దేవస్థానం ఈఓగా త్రినాథరావు బాధ్యతల స్వీకరణ



త్రినాథరావుకు బాధ్యతలు అప్పగిస్తున్న డీసీ సుజాత

సింహాచలం, సెప్టెంబరు 22: సింహాచలం దేవస్థానం నూతన ఈఓగా వేంద్ర త్రినాథరావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి దేవస్థానం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈమేరకు అప్పన్న ఆలయంలో ఇన్‌చార్జి ఈఓగా ఉన్న దేవదాయ శాఖ విశాఖ డిప్యూటీ కమిషనర్ ఎస్. సుజాత నుంచి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సింహాచలం ఈఓగా గతంలో పలుమార్లు తాత్కాలిక బాధ్యతలతో పనిచేశానని, అప్పన్న సేవ చేసే భాగ్యం కలగడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. స్వామివారి ఆస్తుల పరిరక్షణకు కృషి చేస్తూనే భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తానని తెలిపారు. కాగా తొలుత ఆయనకు దేవస్థానం ఉద్యోగులు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకుని పూజలు చేసిన ఈఓ గోత్రనామాలతో అంతరాలయంలో అర్చకులు పూజలు చేసి శేషవస్త్రాన్ని పర్యవేట్టంగా చుట్టారు. గోదాదేవి దర్శనం తరువాత ఆలయ పండితులు చతుర్వేద స్వస్తి వచనాలతో ఆశీర్వచనాలీయగా, ఏఈఓ ఆనందకుమార్ శాలువతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని ప్రసాదాలను అందజేశారు. అనంతరం దేవస్థానానికి చెందిన పలు విభాగాల అధికారులతో ఈఓ సమావేశం నిర్వహించారు. కల్తీ నెయ్యి, ప్రసాదాల తయారీ అంశాలపై చర్చించారు. ఈనెల 21న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సారధ్యంలో జరిగిన తనిఖీలపై చర్చించి, తీసుకోవలసిన చర్యలపై సమాలోచనలు చేశారు. విశాఖ డైయిరీ నుంచి నెయ్యిని యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాలని నిర్ణయించారు. డెయిరీ యాజమాన్యంతో ఇప్పటికే సంబంధిత అధికారులు మాట్లాడగా మార్కెట్‌లో ఉన్న ధర కంటే తక్కువగా 15 కిలోల డబ్బాను రూ.9780లకు ఇచ్చేందుకు వారు సానుకూలత కనబరిచినట్టు ఈఓకు అధికారులు తెలిపగా తక్షణమే కొనుగోలు చేయాలని ఆయన ఆదేశించినట్టు సమాచారం.

చికెన్ ధరలు


బ్యాగ్	రూ.లలో
రైతు ధర	95.00
లైవ్ ధర	115.00
విత్ స్కిన్	200.00
స్కిన్ లెస్	210.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	555
విజయనగరం	559
శ్రీకాకుళం	559

తుఫాన్ హెచ్చరిక కేంద్రం..
స్వర్ణోత్సవ సంబరం

విశాఖలో కేంద్రం ఏర్పాటు చేసి 50 వసంతాలు పూర్తి



విశాఖలోని తుఫాన్ హెచ్చరిక కేంద్రం

రానున్న 24 గంటల్లో ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది... తీరం వెంబడి గంటకు 150 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి... మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదు... ఈసారి వేసవిలో ఎండల తీవ్రత అధికంగా ఉంటుంది. ఇటువంటి ప్రకటనల ద్వారా వాతావరణంలో మార్పులను ఎప్పటికప్పుడు వెలువడించి ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ.. ఆస్తి, ప్రాణ నష్టాల నుంచి కాపాడుతున్నది తుఫాన్ హెచ్చరిక కేంద్రం. ఈ కేంద్రాన్ని విశాఖలో ఏర్పాటు చేసి, నేటితో సరిగ్గా 50 వసంతాలు పూర్తయ్యాయి. తూర్పు తీరంలో తుఫాన్ల ప్రభావానికి ఎక్కువగా గురయ్యే ప్రాంతాల్లో కోస్తా కూడా ఉండడంతో భారత ప్రభుత్వం నగరంలో తుఫాన్ హెచ్చరిక కేంద్రం ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఈ కేంద్రం ఏర్పాటు చేసి సోమవారానికి 50 ఏళ్లు పూర్తయ్యాయి. ఈమేరకు మంగళవారం వేడుకలు నిర్వహించనున్నారు. - విశాఖపట్నం/ఆంధ్రజ్యోతి

తూర్పు తీరంలో తుఫాన్ల ప్రభావానికి గురైన ప్రాంతాల్లో ఏపీ కోస్తా తీరం ఒకటి. ఏటా వచ్చే వరదలతో అపార ఆస్తి, ప్రాణ నష్టం జరుగుతోంది. 1970 దశకంలో వచ్చిన తుఫాన్ల తీవ్రతకు కోస్తా, ఒడిశా భారీగా దెబ్బతిన్నాయి. తుఫాన్ సమాచారం కోసం ఎక్కడో ఢిల్లీ లేదా చెన్నై, హైదరాబాద్‌లో ఉన్న వాతావరణ శాఖాధికారులపై ఆధార పడాల్సిన రోజులవి. దీనికి తెరదించుతూ కోస్తా, ఒడిశాలో తుఫాన్ హెచ్చరిక కేంద్రాలు ఏర్పాటు చేయాలని భారత వాతావరణ శాఖ ఆలోచన చేసి 1974లో సైక్లోన్ డిస్ట్రెస్ మిటిగేషన్ కమిటీని నియమించింది. ఈ కమిటీ అధ్యయనం చేసి విశాఖపట్నం, భువనేశ్వర్‌లో కేంద్రాలు నెలకొల్పాలని సిఫార్సు చేసింది. దాని ఫలితంగానే 1974 సెప్టెంబరు 23న వాల్తేర్‌లో తుఫాన్ హెచ్చరిక కేంద్రం ఏర్పాటైంది. దీనికి తొలి డైరెక్టర్‌గా సేన్‌రాయ్ నియమితులయ్యారు.

1870లో వాతావరణ పరిశీలనా కేంద్రం ఏర్పాటు

విశాఖలో 1870లోనే వాతావరణ పరిశీలనా కేంద్రం ఏర్పాటు చేశారు. నీటి పారుదల శాఖ కార్యాలయం ఆవరణలో అబ్జర్వేటరీ నెలకొల్పి బెలూన్లు ఎగురవేసి దాని ఆధారంగా నగరంలో వాతావరణం తెలుసుకునేవారు. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో విశాఖ ఎయిర్‌పోర్టులో వాతావరణం అందించే (ఫోర్‌కాస్టింగ్‌యూనిట్) విభాగాన్ని ఏర్పాటు చేశారు. అమెరికా నిర్వహించే రేడియో సౌండ్ సిస్టమ్ ఆధారంగా ఎయిర్ పోర్టులో విమానాల రాకపోకలకు బెలూన్లు ఎగురవేసేవారు. తరువాత 1944లో స్టేషన్‌ను సెల్ఫ్ రికార్డింగ్ పరికరాలతో మరింత ఆధునికీకరించారు. మహారాణిపేట నీటి పారుదల శాఖలో నెలకొల్పిన అబ్జర్వేటరీని తీసుకెళ్లి ఎయిర్‌పోర్టుకు మార్చి కొంతకాలం నిర్వహించారు. దీన్ని 1949-50లో ఏయూకి తరలించారు. మరింత సమాచారం కోసం ఇదే కేంద్రంలో ఫ్యాన్‌టైప్ రేడియో సౌండ్ సిస్టమ్, రేడియేషన్ యూనిట్, మోటాక్స్ రేడియో థియోడోలైట్ యూనిట్లు ప్రారంభించారు. తర్వాత 1961లో ఇక్కడే సిస్మోలాజికల్ యూనిట్ ఏర్పాటు చేశారు.

సొంత భవనం ఏర్పాటు ఇలా..

ఈ విభాగానికి సొంత భవనం ఏర్పాటు చేయాలన్న తలంపుతో కిర్లంపూడి లేఅవుట్ (ప్రస్తుతం తుఫాన్ హెచ్చరిక కేంద్రం ఉన్న భవనం)లో 1970లో భవనం నిర్మించి ఏయూలోని రేడియో సౌండ్ యూనిట్‌ను తరలించారు. 2.7 ఎకరాల విస్తీర్ణంతో కూడిన స్థలాన్ని ఏయూ నుంచి 99 ఏళ్లకు లీజుకు తీసుకున్నారు. అదే సమయంలో ఎస్. బ్యాండ్ (10 సెం.మీ.లు) జేఆర్‌సీ తుఫాన్లు పసిగట్టే రాడార్ దేశంలో తొలిసారి డాల్ఫిన్ నోస్ కొండపై నెలకొల్పారు. ఎయిర్ పోర్టులో వాతావరణ శాఖ కార్యాలయం, ఏయూలో రేడియేషన్ సిస్మోలాజీ యూనిట్ల పర్యవేక్షణకు భారత్ వాతావరణ శాఖ సేన్‌రాయ్‌ను గ్రేడ్-1 అధికారిగా నియమించింది. ఆ క్రమంలోనే 1973లో సైక్లోన్ డిస్ట్రెస్ మిటిగేషన్ కమిటీ సిఫారసు మేరకు 1974 సెప్టెంబరు 23న ఇదే భవనంలో తుఫాన్ హెచ్చరిక కేంద్రం ఏర్పాటైంది. శాఖాపరమైన మార్పుల నేపథ్యంలో 1986లో ఎయిర్‌పోర్టులో ఫోర్‌కాస్టింగ్ యూనిట్ మూసివేసినా నేవీ ఆధ్వర్యంలో అబ్జర్వేటరీ పనిచేస్తోంది. డాల్ఫిన్‌నోస్‌పై ఉండే రాడార్ స్థానంలో 1982లో ఈ ఈసీ రాడార్ నెలకొల్పి అక్కడ ఉండే ఉపరితల వాతావరణ పరిశీలనా కేంద్రాన్ని తుఫాన్ హెచ్చరిక కేంద్రానికి తీసుకువచ్చారు. సాంకేతికత అందుబాటులోకి వచ్చిన తరువాత విశాఖలో వాతావరణం కోసం పనిచేసే స్టేషన్లను మార్పు చేయడంలో భాగంగా 1983లో వి.శాట్ స్టేషన్ ఏర్పాటు, ఇంకా 1985లో విపత్తు హెచ్చరిక వ్యవస్థ, 2002లో హైవిండ్ స్పీడ్ రికార్డర్, 2003లో ఉపగ్రహాల ద్వారా వచ్చే వాతావరణ డేలా చిత్రాలు, వరల్డ్ స్పేస్ డిజిటల్ రిసీవర్ నెలకొల్పారు. డాల్ఫిన్‌నోస్‌పై ఉన్న రాడార్‌కు బదులుగా కైలాసగిరి కొండపై 2006లో జర్మన్‌కు చెందిన వెదర్‌డాప్లర్ రాడారును నెలకొల్పారు. ఈ కేంద్రం 500 కి.మీ. పరిధిలో వాతావరణ మార్పులపై ఎప్పటికప్పుడు ఛాయాచిత్రాలను నిక్షిప్తం చేస్తోంది. ఇంకా 2017లో నౌకాస్టు (మూడు గంటల వ్యవధిలో సంభవించే వాతావరణ మార్పులు తెలిపే) వ్యవస్థ ఏర్పాటైంది.

క్షణాల్లో తుఫాన్లపై సమాచారం

ఈ కేంద్రం ఏర్పాటు తరువాత బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫానపై ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. అల్పపీడనం నుంచి తుఫాన్‌గా మారి తీరం దాటే వరకు నిరంతరం పర్యవేక్షించి ఎప్పటికప్పుడు బులెటిన్ల రూపేణా విడుదల చేస్తున్నారు. సగటున ఏడాదికి ఒక తుఫాన్ అయినా కోస్తా తీరం తాకుతున్న నేపథ్యంలో ఈ కేంద్రం ఇస్తున్న సమాచారం ఎంతగానో ఉపయోగపడుతోంది. 24 గంటల పాటు పనిచేసే ఈ కేంద్రం నుంచి రైతులకు విలువైన సమాచారం అందిస్తున్నారు. ప్రతిరోజూ 100కి పైగా రైతులు వాతావరణం కోసం ఫోన్లు చేస్తుంటారు. ఉదయం ఆరుగంటలు, మధ్యాహ్నం 1.30 గంటలు, సాయంత్రం ఆరుగంటలు, రాత్రి 11 గంటలకు మత్స్యకారులకు బులెటిన్లు జారీ చేస్తారు. స్వాతంత్ర్యానంతరం ప్రారంభించిన బెలూన్లు విడిచిపెట్టే విధానం ఇప్పటికీ కొనసాగిస్తూ రోజుకు రెండు సార్లు ఉపరితలంలోకి వాటిని పంపిస్తారు.

- ▸▸ 1870లో తొలుత వాతావరణ పరిశీలన కేంద్రం ఏర్పాటు
- ▸▸ 1974 సెప్టెంబరు 23న తుఫాన్ హెచ్చరిక కేంద్రంగా మార్పు
- ▸▸ దేశంలో తొలిసారిగా ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ఇదొక్కటి
- ▸▸ రేపు వేడుకలు

ఆనందంగా ఉంది

- భారతి శ్రీకాంత్ సాబ్లే, డైరెక్టర్, తుఫాన్ హెచ్చరిక కేంద్రం



కోస్తాకు తుఫాన్ల తాకిడికి సంబంధించి ఎప్పటికప్పుడు సమాచారం ఇచ్చేందుకు 1974లో ఇక్కడ తుఫాన్ హెచ్చరిక కేంద్రం ఏర్పాటైంది. అప్పట్లో అందుబాటులో ఉన్న సమాచారం, పలు రకాల సాధనాల ద్వారా వచ్చే వివరాల మేరకు బులెటిన్లు ఇచ్చేవారు. ఆధునిక సాంకేతికత అందుబాటులోకి రావడం, కైలాసగిరిపై డాప్లర్ వెదర్ రాడార్ ఏర్పాటు, ఉపగ్రహ ఛాయాచిత్రాలు లభించడంతో ఇప్పుడు కోస్తా ప్రజలకు ఖచ్చితమైన సమాచారం అందిస్తున్నాం. నా హయాంలో 50 ఏళ్ల వేడుకలు జరగడం ఆనందంగా ఉంది.

తిరుపతి లడ్డూ అపవిత్రతపై వీహెచ్‌పీ నిరసన



కోటవురట్లలో పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

కోటవురట్ల, సెప్టెంబరు 22: తిరుపతి లడ్డూ అపవిత్రతపై విశ్వ హిందూ పరిషత్ నాయకులు ఆదివారం కోటవురట్ల జంక్షన్ వద్ద నిరసన ర్యాలీ, మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షులు వి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తిరుపతి లడ్డూలో జంతువుల కొవ్వు కలపడం కలిచి వేసిందన్నారు. హిందువులు ప్రత్యక్ష దైవంగా కొలుస్తున్న వేంకటేశ్వరస్వామి ప్రసాదాన్ని కల్తీ చేయడం దుర్మార్గమన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి, వాస్తవాలు హిందూ సమాజం ముందు ఉండాలన్నారు. ఈ అంశంపై ప్రభుత్వం ఫాస్ట్‌ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి, నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ రాష్ట్రకార్యదర్శి తనికెళ్ల సత్యరవికుమార్, కోశాధికారి వలిపర్తి దుర్గాప్రసాద్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు రక్షణ కల్పించడమే లక్ష్యం

▸▸ మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు శ్యామ్ ప్రసాద్



సభ్యులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

అనకాపల్లి టౌన్, సెప్టెంబరు 22 : ప్రజలకు రక్షణ కల్పించడమే కౌన్సిల్ ధ్యేయమని మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు శ్యామ్ ప్రసాద్ అన్నారు. స్థానిక జార్జిక్లబ్ సమావేశమందిరంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు మళ్ల సన్యాసినాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాల నివారణకు మానవ హక్కుల కౌన్సిల్ సభ్యులు ప్రజలకు గ్రామస్థాయి నుంచి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. చట్టాలను ఉల్లంఘిస్తే మానవహక్కుల కౌన్సిల్‌కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఇప్పటివరకు చట్టాలను ఉల్లంఘించిన వారిపై ఆరు వేల కేసులు నమోదు చేయగా వాటిలో 1,200 కేసులకు తీర్పు వెలువడిందన్నారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సభ్యులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గుర్తింపు కార్డులు అందజేశారు. రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎస్‌వీ రమణ, బి. సురేష్, అనకాపల్లి, ఎలమంచిలి, చోడవరం, పాడేరు, అరకు, నర్సీపట్నం ప్రాంతాలకు చెందిన కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

చిన్న పిల్లల వైద్యుడు స్నేహిత్‌రెడ్డికి ఆక్స్‌ఫర్డ్ వర్సిటీలో ఫెలోషిప్

▸▸ ప్రతిష్ఠాత్మక ఐఏపీ ఫెలోషిప్ ఆక్స్‌ఫోర్డ్ ఇన్ పీడియాట్రిక్స్‌కు ఎంపిక



చిన్న పిల్లల వైద్యుడు డాక్టర్ స్నేహిత్ రెడ్డి

నర్సీపట్నం, సెప్టెంబరు 22 : నర్సీపట్నంలో నివాసం ఉంటున్న చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్ స్నేహిత్ రెడ్డి ప్రతిష్ఠాత్మక ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ హాస్పిటల్‌లో ఐఏపీ ఆక్స్‌ఫర్డ్ ఫెలోషిప్ ఇన్ పీడియాట్రిక్స్ కోర్సుకు ఎంపికయ్యారు. దేశ వ్యాప్తంగా 28 మంది చిన్నపిల్లల వైద్యులు ఈ ఫెలోషిప్ ఇంటర్వ్యూకు హాజరవగా, వారిలో ముగ్గురు మాత్రమే ఫెలోషిప్ ఆక్స్‌ఫోర్డ్ ఇన్ పీడియాట్రిక్స్‌కు ఎంపిక కావడం విశేషం. ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రతినిధులు సంయుక్తంగా ఇంటర్వ్యూ నిర్వహించారు. స్నేహిత్ రెడ్డి ఎండీ పీడియాట్రిక్స్‌తో పాటు అదనంగా డీఎన్‌బీ, ఎంఆర్‌సీపీసీహెచ్ (యూకే), డీసీహెచ్ (యూకే) ఐబీసీఎల్‌సీ డిగ్రీలు చేసి ఉండటంతో ఆక్స్‌ఫర్డ్ ఆస్పత్రిలో సీటు సాధించ గలిగారు. ఈ ఫెలోషిప్ పొందడం ద్వారా స్నేహిత్ రెడ్డి ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ఆస్పత్రి చిన్న పిల్లల విభాగంలో ఎండోక్రైనాలజీ సూపర్ స్పెషాలిటీ కోర్సు చేసే అవకాశం దక్కించుకోగలిగారు.

ఆంధ్రా మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్..

డాక్టర్ స్నేహిత్‌రెడ్డి గుంటూరులో పదో తరగతి, విజయవాడలో ఇంటర్ వరకు చదువుకున్నారు. ఎంబీబీఎస్ ఆంధ్రా మెడికల్ కళాశాల (ఏఎంసీ)లో పూర్తి చేశారు.

ముంబైలోని లోకమాన్య తిలక్ మునిసిపల్ మెడికల్ కళాశాలలో ఎండీ పీడియాట్రిక్స్ పూర్తి చేశారు. అక్కడే భాయ్ జార్జాయ్ వాడియా ప్రముఖ చిన్న పిల్లల ఆస్పత్రిలో సీనియర్ రెసిడెన్సీగా ఒక సంవత్సరం పని చేశారు. తర్వాత అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు సీహెచ్‌సీలో చిన్న పిల్లల వైద్యుడుగా పని చేశారు. సూపర్ స్పెషాలిటీ కోర్సు చదువుకు ఇబ్బందిగా ఉంటోందనే ఉద్దేశంతో ఉద్యోగానికి రాజీనామా చేశారు. ప్రస్తుతం విశాఖపట్నంలోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో పని చేస్తున్నారు. స్నేహిత్‌రెడ్డి తల్లిదండ్రులు గుంటూరు జిల్లా ముట్లూరు జేవీఆర్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా, తండ్రి అదే పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నారు.

ముగిసిన సౌత్ జోన్ ఫిజీషియన్ల సదస్సు

విశాఖపట్నం, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి) : విశాఖ వేదికగా మూడు రోజుల పాటు నిర్వహించిన సౌత్ జోన్ అండ్ సౌత్ మిడ్ జోనల్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియా సదస్సు విజయవంతంగా ముగిసిందని సదస్సు కన్వీనర్, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె. రాంబాబు తెలిపారు. మూడు రోజుల సదస్సు ముగిసిన నేపథ్యంలో సిరిపురం వద్ద ఉన్న చిల్డ్రన్ ఎరీనాలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆదివారం ఆయన మాట్లాడారు. సదస్సుకు దక్షిణ భారతంలోని పలు రాష్ట్రాల నుంచి 1200 మంది ఫిజీషియన్లు హాజరయ్యారని చెప్పారు. అలాగే దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 67 మంది నిపుణులు పాల్గొని వైద్య పద్ధతుల్లో వచ్చిన అధునాతన మార్పులను తెలియజేసినట్టు తెలిపారు. ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా, గుండె నొప్పిని ముందుగా ఎలా గుర్తించాలి, ప్రమాదకర స్థితిలో రోగి వస్తే ఏవిధమైన సేవలు అందించాలన్న విషయాలను తెలియజేసినట్టు పేర్కొన్నారు. నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవడం, టెలీ మెడిసిన్, డిజిటల్ ల్యాబ్ రిపోర్టులను భద్రపరచడం వంటి అంశాలపై చర్చించినట్టు తెలిపారు.

అప్పన్నకు స్వర్ణ పుష్పార్చన



స్వామివారికి స్వర్ణ పుష్పాలతో పూజ చేస్తున్న దృశ్యం

సింహాచలం, సెప్టెంబరు 22 : వరాహలక్ష్మీనృసింహస్వామికి ఆర్జిత సేవల్లో భాగంగా స్వర్ణ పుష్పార్చన ఆదివారం వైభవంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తిచేశారు. ఉత్సవ మూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. ఆలయ పద్మనిధి నుంచి స్వర్ణ పుష్పాలు బయటకు తీసి భక్తులతో స్పృశింపజేసి బేడా మండప ప్రదక్షిణ చేశారు. అనంతరం భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. నారసింహ అష్టోత్తర శతనామావళి పఠిస్తూ ప్రతి నామానికి ఒక సిరి సంపెంగతో అర్చన జరిపారు.

నూకాంబికను దర్శించుకున్న 'రివైండర్' దర్శకుడు



నూకాంబిక అమ్మవారిని దర్శించుకుంటున్న కల్యాణ్ చక్రవర్తి

కొత్తూరు, సెప్టెంబరు 22: ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబిక అమ్మవారిని రివైండర్ చిత్రం దర్శకుడు పెంటకోట కల్యాణ్ చక్రవర్తి ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైర్ క్రియేషన్స్ బేనర్‌లో హీరో సాయి రోనాక్, హీరోయిన్ అమృత చౌదరి, ప్రధాన పాత్రలో హీరో సురేష్, స్మాట్ రెడ్డి, జబర్దస్త్ బ్యాచ్, ఫన్ బకెట్ కామెడీ, సంగీతం ఆశీర్వాద్ నటించారన్నారు. ఈ చిత్రం అక్టోబరు 18న తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ కానున్నదని, కొత్త కథనంతో ప్రజలందరికీ నచ్చే విధంగా రూపొందించామన్నారు. తమకు అమ్మవారి ఆశీస్సులతో పాటు ప్రజాదరణ కూడా ఉండాలని కోరారు. కార్యక్రమంలో నూకాంబిక అమ్మవారి దేవస్థానం మాజీ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, దేవస్థానం సిబ్బంది వేగి మురళీ, వాసు, సందీప్ పాల్గొన్నారు.

కోనాం జలాశయానికి భారీగా వరద నీరు



మెయిన్ గేట్లు, దిగువ గేట్ల ద్వారా విడుదలవుతున్న సాగునీరు

చీడికాడ, సెప్టెంబరు 22: మండలంలో కోనాం జలాశయం నీటిమట్టం ఆదివారం ఉదయానికి 98.50 మీటర్లకు చేరుకుంది. జలాశయం గరిష్ఠ నీటిమట్టం 101.25 మీటర్లు కాగా, జలాశయం ఎగువ ప్రాంతాల నుంచి 180 క్యూసెక్కులు వరద నీరు వస్తుండగా ఎగువ, దిగువ కాలువల ద్వారా వంద క్యూసెక్కులు, అలాగే మెయిన్ గేట్ల ద్వారా 80 క్యూసెక్కులు వృథాగా బొడ్డేరులోకి పోతోంది. అయితే రెండు రోజులుగా తుఫాన్ వర్షాలు కురుస్తుండడంతో నీటిమట్టం వంద మీటర్లకు చేరవచ్చునని నీటి పారుదలశాఖ ఏఈ జయరాంపడాల్ విలేకరులకు తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో పూర్తిస్థాయిలో వరి పంటకు సాగునీరు అందజేస్తామని ఆయన చెప్పారు.

జోరుగా ఇసుక అక్రమ తవ్వకాలు

- కారిడార్ కోసం సేకరించిన భూముల్లో సైతం ఇదే తంతు
- అధికారులు పట్టించుకోవడం లేదని పలు గ్రామాల ప్రజలు ఆవేదన


అమలాపురం తీరం ఒడ్డున ఇసుక తవ్వకాలు జరిపిన దృశ్యం

నక్కపల్లి, సెప్టెంబరు 22 : మండలంలోని అమలాపురం, డీఎల్‌పురం పంచాయతీల పరిధిలో సముద్రపు ఇసుక అక్రమ తవ్వకాలను నిరోధించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. సముద్రపు ఇసుకను అక్రమంగా తవ్వి, రాత్రి వేళల్లో రవాణా చేసి తోటల్లో నిల్వ చేస్తున్నారని పలువురు చెబుతున్నారు. విశాఖ, చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కోసం సేకరించిన భూముల్లో కూడా ఇష్టారాజ్యంగా ఇసుకను తవ్వి విక్రయించేస్తున్నారని ఎరుపిల్లి సత్తిబాబు ఆరోపించారు. ఇసుకఅక్రమ రవాణా వల్ల తీర ప్రాంతానికి ముప్పు కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా రాత్రి వేళల్లో ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలించడం వల్ల తమకు ఇబ్బందిగా ఉంటోందని పేర్కొన్నారు. ఈ తంతు యథేచ్ఛగా సాగుతున్నా మైన్స్, ఏపీఐఐసీ ,రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు.

ఘనంగా కనకదుర్గమ్మవారి రథోత్సవం


ఆలయంలో కొలువుదీరిన కనకదుర్గమ్మ

పాయకరావుపేట, సెప్టెంబరు 22 : పట్టణంలోని కోటలోవ పరిధి దుర్గానగర్‌లో కనకదుర్గమ్మ వారి రథోత్సవాన్ని ఆదివారం నేత్రపర్వంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రధాన అర్చకులు రాచకొండ సుధాకర్ ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం ఉత్సవ మూర్తిని రథంపై అధిష్ఠించారు. కలశ స్థాపన, గరగలు, తోడపెద్దుల సంబరాలు, కోలాటాల నడుమ పాయకరావుపేట, తుని పట్టణాల్లో శోభాయాత్ర ఘనంగా సాగింది. ఆలయ ధర్మకర్తలు దండెం నాగేశ్వరరావు, తాతీలు తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


పాయకరావుపేటలో అమ్మవారి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

కుమ్మర శాలివాహన సభ్యుల ఆత్మీయ కలయిక

కశింకోట, సెప్టెంబరు 22 : మండల కేంద్రం కశింకోటలో కుమ్మర శాలివాహన సామాజికవర్గం ఆత్మీయ కలయిక ఆదివారం ఏర్పాటైంది. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సమాజికవర్గ సభ్యులంతా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం వారికి సంఘం ప్రతినిధులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

16 మంది తహసీల్దార్లకు పోస్టింగ్స్

విశాఖపట్నం, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి విశాఖ జిల్లాలో 16 మంది తహసీల్దార్లను బదిలీ చేస్తూ కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ ఆదివారం రాత్రి ఉత్తర్వులు విడుదల చేశారు. పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాల నుంచి వచ్చిన ముగ్గురు, అల్లూరి సీతారామరాజు జిల్లాలో పనిచేస్తున్న మరో ముగ్గురికి విశాఖలో పోస్టింగ్స్ ఇచ్చారు. విశాఖ నుంచి ముగ్గురిని అనకాపల్లికి, అనకాపల్లి జిల్లా నుంచి ఇద్దరిని అల్లూరిసీతారామరాజు జిల్లాకు పంపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరేట్ ఏవో ఎంటీ అప్పారావును విశాఖ కలెక్టరేట్‌లో మెజిస్టీరియల్ సెక్షన్ సూపరింటెండెంట్‌గా, జి.మాడుగుల తహసీల్దారు పి.లచ్చాపాత్రుడును మహారాణిపేట తహసీల్దారుగా, డుంబ్రిగుడ, అరకు తహసీల్దార్లు నాగమ్మ, ఎ.వేణుగోపాల్‌ను అనకాపల్లి జిల్లాకు బదిలీచేశారు. అనకాపల్లి జిల్లా ఎలమంచిలి తహసీల్దారు ఎస్.రాణి అమ్మాజిని విశాఖ కలెక్టరేట్ భూ పరిరక్షణ ప్రత్యేక తహసీల్దారుగా, కోటవురట్ల తహసీల్దారు కె.జానకమ్మను విశాఖ ఆర్డీవో కార్యాలయం ఏవోగా నియమించి, అక్కడ ఉన్న కె.రమాదేవిని అనకాపల్లి జిల్లాకు కేటాయించారు. పార్వతీపురం మన్యం జిల్లా నుంచి వచ్చిన డి.రవిని కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్‌గా బదిలీచేసి అక్కడ పనిచేస్తున్న కె.జయను విజయనగరం జిల్లాకు బదిలీ చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా నుంచి వచ్చిన తహసీల్దారు ఎం.భుజంగరావును ములగాడ తహసీల్దారుగా నియమించి, అక్కడ ఉన్న జె.తారకేశ్వరిని జీవీఎంసీ ఎస్టేట్ ఆఫీసర్‌గా, శ్రీకాకుళం జిల్లా నుంచి వచ్చిన పి.అమలను పెదగంట్యాడ తహసీల్దారుగా నియమించారు. అక్కడి తహసీల్దార్ ఎల్.రామారావును అనకాపల్లి జిల్లాకు బదిలీ చేశారు. విశాఖ కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్లుగా గతంలో పోస్టింగ్స్ పొందిన ఎ.శ్రీనివాసరావును అనకాపల్లి, వి.శ్యాంకుమార్‌ను అల్లూరి సీతారామరాజు జిల్లాకు బదిలీ చేశారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట, మాకవరపాలెం తహసీల్దార్లు కె.జయప్రకాష్, ఎంవీవీ.ప్రసాద్‌ను అల్లూరి సీతారామరాజు జిల్లాకు బదిలీ చేశారు. అల్లూరి, అనకాపల్లి జిల్లాకు కేటాయించిన తహసీల్దార్లకు సంబంధిత జిల్లా కలెక్టర్లు పోస్టింగ్స్ ఇవ్వనున్నారు. విశాఖ జిల్లాలో డిప్యూటీ తహసీల్దార్లు, ఇతర ఉద్యోగుల బదిలీ ఉత్తర్వులపై కలెక్టర్ సంతకం చేసినా వివరాలు వెల్లడికాలేదు.

ఏయూలో డిజీ లాకర్

... 5వ పేజీ తరువాయి

అకౌంట్స్‌ను ఓపెన్ చేయాలంటే ఓటీపీ ఎంటర్ చేయాలి. ఓటీపీ ఎంటర్ చేయగానే విద్యార్థులు తమకు కేటాయించిన ఏబీసీ అకౌంట్స్‌లో సర్టిఫికెట్లను చూసుకోవచ్చు. ఇందులో ఒరిజినల్ డిగ్రీ పట్టాలు, మార్కుల జాబితాలు, ఇతర సర్టిఫికెట్లు ఉంటాయి. వాటిని విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకోవడంతోపాటు ఇంటర్వ్యూలకు వెళ్లినప్పుడు నేరుగా అకౌంట్ లాగిన్ ద్వారా అధికారులకు చూపించవచ్చు. విద్యార్థులు ఒక కాలేజీ, వర్సిటీ నుంచి మరో కాలేజీ, వర్సిటీకి వెళ్లినప్పుడు కూడా క్రెడిట్స్‌ను బదిలీచేసుకునే వెసులుబాటు ఉంటుంది. సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు వర్సిటీల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా డిజి లాకర్‌లోనే అందుబాటులో ఉంచుతామని అధికారులు వెల్లడించారు. ఈ ప్రక్రియ పూర్తయిన తరువాత విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఏయూ ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ శశిభూషణరావు వెల్లడించారు.

బదిలీల జాతర

... 5వ పేజీ తరువాయి

పనిచేస్తున్న రోహన్‌కుమార్ పెదగంట్యాడ, విజయనగరం జిల్లా చిట్స్‌లో పనిచేస్తున్న కీర్తి ప్రియ పెందుర్తి, శ్రీకాకుళం ఆడిట్‌లో పనిచేస్తున్న లక్ష్మీనారాయణ గోపాలపట్నం బదిలీ కోరుకున్నారు. వచ్చే ఏడాది మార్చి 31లోగా పదవీ విరమణ చేయనున్న సబ్ రిజిస్ట్రార్లను బదిలీ చేయవద్దని ప్రభుత్వం సూచించడంతో ఆనం దఫ్తరంలోని ఆనంద్‌కుమార్‌ను అక్కడే కొనసాగించారు. యూనియన్‌లో రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా పనిచేస్తున్న ద్వారకానగర్ సబ్ రిజిస్ట్రార్ డీవీ నారాయణ ఆ కోటాలో అక్కడే కొనసాగడానికి అనుమతించారు. గోపాలపట్నంలో పనిచేస్తున్న మాధవిని అనకాపల్లి జాయింట్-1గా, విజయనగరంలో జాయింట్-1గా పనిచేస్తున్న నిరంజన్‌ను అనకాపల్లిలోని జాయింట్-2 సబ్ రిజిస్ట్రార్‌గా నియమించారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో పనిచేస్తున్న కమలకు నర్సీపట్నం, ఎలమంచిలిలో పనిచేస్తున్న అప్పారావుకు లంకెలపాలెం, మధురవాడలో పనిచేస్తున్న మోహన్‌రావుకు పార్వతీపురం, నక్కపల్లిలో పనిచేస్తున్న జిలానీ బేగం సబ్బవరం బదిలీ అయ్యారు. పాలకొండ నుంచి సీహెచ్ఎన్ మూర్తిని కె.కోటపాడుకు, అసైన్డ్ ల్యాండ్ వివాదంలో సస్పెన్షన్‌కు గురై కోర్టు ఆదేశాలతో భీమిలిలో విధుల్లోచేరిన సబ్‌రిజిస్ట్రార్ తులసీదాస్ రణస్థలం వెళ్లారు

పర్యాటక ప్రాంతంగా కొండకర్ల ఆవ

- ఆవ కనిపించకుండా మాజీ ఎమ్మెల్యే నివాసం అడ్డు
- అటవీ భూములు ఆక్రమించిన వారిపై చర్యలు
- 'ఇది మంచి ప్రభుత్వం'లో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్


అచ్యుతాపురం మండలం కొండకర్లలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుందరపు, చిత్రంలో ప్రగడ

అచ్యుతాపురం రూరల్, సెప్టెంబరు 22 : కొండకర్ల ఆవను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొండకర్లలో ఆదివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణం తరువాత కొండకర్లను పూర్తి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఆవ కనిపించకుండా మాజీ ఎమ్మెల్యే నివాసం అడ్డుగా ఉందన్నారు. ఫారెస్టు భూములు కొందరు ఆక్రమించినట్టు తమకు సమాచారం అందిందని, వారిపై చర్యలకు ఆదేశించనున్నామని వివరించారు. రాష్ట్రం సంక్షోభంలో ఉన్నప్పటికీ సంక్షేమ పాలన అందిస్తున్నామన్నారు. టీడీపీ ఎలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా కూటమి పాలన సాగుతున్నట్టు చెప్పారు. అనంతరం గ్రామస్థులు వీరిని గజమాలతో సత్కరించారు. కూటమి నాయకులు జనపరెడ్డి శ్రీనివాసరావు, భవానీ భాస్కరరావు, రాజాన రమేష్‌కుమార్, రాజాన సన్యాసినాయుడు, గొంతిన భక్త సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

చినదొడ్డిగల్లులో....

నక్కపల్లి : మండలంలోని చినదొడ్డిగల్లులో కూటమి నాయకులు ఆదివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నేత గెడ్డం బుజ్జి ఇంటింటికీ వెళ్లి వంద రోజుల ప్రభుత్వ పాలనలో సాధించిన ప్రగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వెలగా సుధాకర్, నల్లల రత్నాజీ, వెలగా శ్రీను, జగ్గన్నదొర తదితరులు పాల్గొన్నారు.

ఇది ప్రజా ప్రభుత్వం : కొణతాల

కశింకోట : ఇది ప్రజా ప్రభుత్వమని, అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగుతోందని అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. మండలంలోని నర్సింగబిల్లిలో ఆదివారం నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మాట్లాడారు. వంద రోజు పాలనలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టినట్టు చెప్పారు. నియోజకవర్గం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావుతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కశింకోట : నర్సింగబిల్లిలో కరపత్రాన్ని అందజేస్తున్న కొణతాల, పీలా


నక్కపల్లి : చినదొడ్డిగల్లులో కరపత్రం చూపుతున్న గెడ్డం బుజ్జి

యూరియా కొరత లేదు.. రైతులు ఆందోళన చెందవద్దు

- ఏవో మోహన్‌రావు

ఎలమంచిలి, సెప్టెంబరు 22 : ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ పనులు చేపట్టే రైతులకు ఎటువంటి యూరియా కొరత లేదని, అన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని ఎలమంచిలి వ్యవసాయాధికారి మోహన్‌రావు ఆదివారం తెలిపారు. మండలంలో 5,120 ఎకరాల్లో వరి సాగులో ఉన్నట్టు చెప్పారు. ఇప్పటికే అన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా 94 మెట్రిక్ టన్నుల యూరియాను అందించామన్నారు. మన గ్రోమోర్ సెంటర్ నుంచి 170 మెట్రిక్ టన్నులు, పులపర్తి ట్రేడర్స్ నుంచి 378 మెట్రిక్ టన్నులు యూరియాను రైతులకు అందించామని వివరించారు. ఇంకా రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 120 మెట్రిక్ టన్నుల యూరియాకు ఇండెంట్ పెట్టామన్నారు. ఇప్పటికే మునిసిపాలిటీలోని తెరువుపల్లి, రేగుపాలెం రైతు సేవా కేంద్రం, పులపర్తిలో కలిపి 20 మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉన్నట్టు వివరించారు. రైతులు యూరియా కోసం ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. పట్టణంలో ప్రైవేటు డీలర్లు లేరని, అధిక ధరలకు విక్రయించడం లేదని పేర్కొన్నారు. ఒకవేళ ఎవరైనా అధిక ధరలకు విక్రయిస్తే తన దృష్టికి తేవాలని సూచించారు.

పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ


ర్యాలీ నిర్వహిస్తున్న బ్యాంకు సిబ్బంది

అనకాపల్లి టౌన్, సెప్టెంబరు 22 : స్థానిక రింగు రోడ్డులోని ఎన్టీఆర్ మార్కెట్ యార్డుకు వెళ్లే రహదారిలో ఆదివారం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ అధికారులు, సిబ్బంది చీపుర్లు చేతబట్టి రహదారులను తీర్చిదిద్దారు. ఎన్టీఆర్ మార్కెట్ యార్డు పరిసరాల్లో రోడ్లను శుభ్రపర్చారు.

భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలు


వినాయకుని అనుపోత్సవంలో పాల్గొన్న గణపతిసేవా సంఘం సభ్యులు


ఎలమంచిలి : ధర్మవరం మండపంలో మహిళా కమిటీ సభ్యులు


పరవాడ : దిబ్బపాలెంలో అన్నసమారాధన ప్రారంభిస్తున్న అదీప్‌రాజ్

కొత్తూరు, సెప్టెంబరు 22 : అనకాపల్లి పట్టణంలోని పలు ప్రాంతాల్లో వినాయక విగ్రహాల అనుపోత్సం ఆదివారం అత్యంత ఘనంగా జరిగింది. స్వామివారికి విశేష పూజలు నిర్వహించిన అనంతరం మేళతాళాలు, బాజాభజంత్రీల నడుమ వీధిల్లో ఊరేగిస్తూ ముందుకు సాగారు. గవరపాలెం దొడ్డి గోపాలయ్య వీధిలో ఏర్పాటు చేసిన వినాయకుడ్ని వీధి మహిళలతో పాటు పెద్ద సంఖ్యలో యువకులు ఊరేగింపుగా తీసుకు వెళ్లి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గణపతి సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఎలమంచిలి : పట్టణంలోని ధర్మవరంలో గల వాటర్ ట్యాంకు వద్ద వినాయక ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇక్కడ విశేషం ఏమిటంటే ఈ వేడుక జరుపుతున్నది దాదాపుగా అంతా మహిళలే కావడం. విరాళాల సేకరణ, మండపం ఏర్పాటు, నిత్యం పూజలు, అన్నదానం తదితరాల అన్నింటిలో వీరే ముందుంటున్నారు. ధర్మవరం వీధికి చెందిన కొఠారు రత్నం, మేరీ, తేజకుమారి, రాధిక, మణి, నూకమణి, జానకి ప్రమీళ, బాల, జి.నందిని, బుజ్జి తదితర మహిళలంతా కలిసి స్థానికులతో కలిసి ఈ పండుగను జరుపుతున్నారు.

పరవాడ : ముత్యాలమ్మపాలెం పంచాయతీ దిబ్బపాలెంలో వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా స్వామివారిని మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ ఆదివారం దర్శించుకున్నారు. అనంతరం అన్నసమారాధనను ప్రారంభించారు. వైసీపీ రాష్ట్ర సీఈసీ సభ్యుడు పైలా శ్రీనివాస్, స్థానిక నాయకులు బొంది అచ్చిబాబు, కోన రామారావు, మసేను, చిన్న మసేను, బంధం నాగేష్, గొర్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

అనధికార పార్కింగ్‌తో తరుచూ ప్రమాదాలు

- పట్టించుకోని అధికారులు
- అవస్థలు పడుతున్న ప్రజలు

పరవాడ, సెప్టెంబరు 22 : ఇక్కడి మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా నిత్యం అనధికార పార్కింగ్ కొనసాగుతుండడంతో తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. మండల పరిషత్ జంక్షన్ నుంచి ఫార్మాసిటీ మీదుగా లంకెలపాలెం వెళ్లే ప్రధాన మార్గంలో రహదారికి ఇరువైపులా నిత్యం భారీ లారీలు, కంటైనర్ వాహనాలను ఇష్టానుసారంగా నిలుపుతున్నారు. దీంతో అటుగా రాకపోకలు సాగించే వాహనదారులు అవస్థలు పడుతున్నారు. అనధికార పార్కింగ్ వల్ల ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించుకోవడానికి వీలు కావడం లేదని పలువురు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి అనధికార పార్కింగ్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ముఖ్యంగా అచ్యుతాపురం సెజ్‌కు వెళ్లే వాహనాలు ఎక్కువగా రహదారికి ఇరువైపులా అనధికార పార్కింగ్ చేస్తున్నట్టు చెపుతున్నారు. సంబంధిత లారీ డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించాలని పరవాడ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.


మండల పరిషత్ కార్యాలయం జంక్షన్‌లో ఇరువైపులా నిలిపిన వాహనాలు

నేడు హోం మంత్రి అనిత డి.అగ్రహారం రాక



ఎస్.రాయవరం, సెప్టెంబరు 22 : మండలంలోని ధర్మవరం అగ్రహారంలో సోమవారం ఉదయం జరగనున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి హోం మంత్రి వంగలపూడి అనిత హాజరు కానున్నారని ఇన్‌చార్జి ఎంపీడీవో సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించి గ్రామంలో ఏర్పాట్లను ఆయనతో పాటు తహసీల్దార్ విజయకుమార్, టీడీపీ మండల అధ్యక్షుడు అమలకంటి అబద్ధం తదితరులు పరిశీలించారు.

క్షతగాత్రులను పరామర్శించిన 'కొణతాల'

అనకాపల్లి టౌన్, సెప్టెంబరు 22 : కశింకోట మండలం తీడ గ్రామం సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురై ఎన్టీఆర్ వైద్యాలయంలో చికిత్స పొందుతున్న వారిని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. మెరుగైన వైద్యసేవలందించాలని ఆయన సూచించారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ, కూటమి నాయకులు ఉన్నారు.

విద్యార్థినులకు స్టేషనరీ పంపిణీ


స్టేషనరీని అందిస్తున్న ట్రస్టు చైర్మన్ అప్పలరాజు

పరవాడ, సెప్టెంబరు 22 : ఇక్కడి ఎస్సీ బాలికల వసతి గృహం విద్యార్థినులకు అమ్మ ఎడ్యుకేషనల్ ట్రస్టు లాంగ్ నోట్ బుక్స్, పెన్నులు, అట్టలు, బౌల్స్, దుప్పట్లు సమకూర్చింది. వీటిని ట్రస్టు చైర్మన్ ఎం.అప్పలరాజు చేతుల మీదుగా ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ సుజాత, ట్రస్టు సభ్యులు బాషా, ఎం.డి. రాజు తదితరులు పాల్గొన్నారు.

150 మందికి వైద్య పరీక్షలు


రోగులకు పరీక్షలు జరుపుతున్న డాక్టర్ కమలాకర్

రాంబిల్లి, సెప్టెంబరు 22 : అప్పన్నపాలెం కాలనీ సమీపంలో అమృతం మెగా ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శెట్టి అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ కమలాకర్ పురిపండ, డాక్టర్ హేమంత్ కుమార్, డాక్టర్ వీవీ మాధురీ, దిమిలి పీహెచ్‌సీ ఆరోగ్య పర్యవేణాధికారి సిహెచ్.ధనరాజు 150 మంది రోగులను పరీక్షించారు. పలువురికి మందులు అందజేశారు. అనంతరం ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.

'గర్భిణులు విధిగా పోషకాహారం తీసుకోవాలి'


సీమంతాల వేడుకల్లో పాల్గొన్న సీడీపీవో ప్రభావతి

కొత్తూరు, సెప్టెంబరు 22 : గర్భిణులు సకాలంలో పోషకాహారాన్ని తీసుకోవడంతో పాటు పరిశుభ్రత పాటించాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి ప్రభావతి అన్నారు. సంపతిపురం సచివాలయం వద్ద గర్భిణులకు ఆదివారం సామూహిక సీమంతాలతో పాటు పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. గర్భిణులు ఎప్పటికప్పుడు ఆరోగ్య తనిఖీలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నంబారు నాగమణి, ఏసీడీపీవో శశికళ, కొత్తూరు సెక్టార్ సూపర్‌వైజర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

యువకుల చొరవతో గుంతలు పూడ్చివేత


రోడ్డుపై గుంతలు పూడ్చించే పనిలో యువకులు

ఎస్.రాయవరం, సెప్టెంబరు 22 : రేవుపోలవరం నుంచి బంగారమ్మపాలెం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై పలుచోట్ల గుంతలు ఏర్పడడంతో రాకపోకలకు జనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది గుర్తించిన బంగారమ్మపాలేనికి చెందిన కారే సోమేశ్, ఉమ్మడి బంగార్రాజు, కారే నర్సింగ్, జి.సోమేశ్, కారే సోమేశ్, జి.గణేష్ అనే యువకులు ఆదివారం తమ సొంత నిధులతో గుంతలను పూడ్చించారు.

ముగిసిన మండలస్థాయి క్రీడా పోటీలు


అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో పరుగు పందెంలో బాలికలు


పరవాడ నుంచి నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు


సబ్బవరం మండలం ఆరిపాక జడ్పీ హైస్కూల్లో వాలీబాల్ పోటీ

అనకాపల్లి టౌన్, సెప్టెంబరు 22 : మూడు రోజులుగా ఇక్కడ జరిగిన మండలస్థాయి క్రీడా పోటీలు ముగిశాయి. జీవీఎంసీ హైస్కూల్, ఎన్టీఆర్ స్టేడియంలలో అండర్ -14, 17 విభాగాల్లో నిర్వహించిన ఖోఖో, యోగా, చెస్ పోటీలకు 260 మంది హాజరయ్యారని మండల కో-ఆర్డినేటర్ ఎస్.వి.నరసింహం తెలిపారు. వాలీబాల్, కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు 250 మంది, అథ్లెటిక్స్, షటిల్ బ్యాడ్మింటన్‌కు 140 మంది హాజరయ్యారన్నారు. వీరందరికీ క్రీడా ప్రాంగణంలో వసతి, భోజన సౌకర్యాలు కల్పించిన ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ, బ్రహ్మాజీకి ధన్యవాదాలు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరగబోయే నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన వివరించారు.

పరవాడ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు ఇక్కడ నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలు ముగిశాయి. అండర్-14, అండర్ -17 విభాగాల్లో బాలురు, బాలికలకు వేర్వేరుగా పోటీలు నిర్వహించారు. ఎనిమిది హైస్కూళ్ల నుంచి హాజరైన వారిలో అద్భుత ప్రతిభ చూపిన వారిని నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎంవీ నాగేశ్వరరావు, ఫిజికల్ డైరెక్టర్లు తులసీ సత్యవతి, బి.అన్నాజీరావు, లక్ష్మీ, శ్రీదేవి, రౌతు దేవి, గౌరీదేవి, రవి తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం : ఆరిపాక జడ్పీ హైస్కూల్‌లో అండర్-14, 17 బాలుర క్రీడా పోటీలు ముగిశాయి. వాలీబాల్ పోటీల్లో సబ్బవరం ఏపీఆర్ఎస్ విద్యార్థులు విన్నర్స్‌గా, ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు రన్నర్స్‌గా నిలిచారు. ఖోఖో విన్నర్స్‌గా సన్‌రిడ్జ్ స్కూల్ సబ్బవరం, రన్నర్స్‌గా జడ్పీహెచ్ఎస్ నంగినారపాడు, కబడ్డీ విన్నర్స్‌గా జడ్పీహెచ్ఎస్ మలునాయుడుపాలెం, రన్నర్స్‌గా జడ్పీహెచ్ఎస్ ఆరిపాక, బ్యాడ్మింటన్ విన్నర్స్, రన్నర్స్‌గా సబ్బవరం ఏపీఆర్ఎస్ పాఠశాల విద్యార్థులు, చెస్ విన్నర్స్ ఏపీఆర్ఎస్ గురుకుల పాఠశాల, రన్నర్స్‌గా ప్రభుత్వ హైస్కూల్ సబ్బవరం, యోగాలో విన్నర్స్, రన్నర్స్‌గా జడ్పీహెచ్ఎస్ ఆరిపాక విద్యార్థులు నిలిచారు. విజేతలకు హెచ్ఎం మల్లేశ్వరరావు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ మల్ల యోగి బహుమతులు అందజేశారు. సోమవారం ఇక్కడ బాలికల క్రీడా పోటీలు ప్రారంభం కానున్నాయి. బహుమతి ప్రదానోత్సవంలో పీడీలు అబ్దుల్ రెహ్మాన్, చందన్‌వర్మ, పెద్దలు ఆడారి నాగరాజు, మల్ల వెంకటరమణ, దొడ్డి శ్రీనివాసరావు, పెద్ద రాజు తదితరులు పాల్గొన్నారు.

సర్వేలతోనే సరిపెట్టేస్తున్నారే!

▸ గ్రామానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయకపోవడంపై కొరుప్రోలు గ్రామస్థుల ఆందోళన



నిరసన తెలుపుతున్న కొరుప్రోలు గిరిజనులు

రోలుగుంట, సెప్టెంబరు 22 : ఎంకేపట్నం నుంచి కొరుప్రోలు గ్రామానికి రోడ్డు నిర్మాణానికి 2018 ఏడాది నుంచి సర్వేలు చేపట్టడం మినహా కార్యరూపం దాల్చేలా చేయడం లేదంటూ ఆదివారం కొరుప్రోలు గ్రామ గిరిజనులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ తమ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని కోరుతూ పింఛన్ తీసుకోవడానికి డోలిమోతపై వెళ్లి గత నెల 2న నిరసన తెలిపిన నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఇంజనీరింగ్ అధికారులు ప్రాథమిక సర్వే చేపట్టి జిల్లా కలెక్టర్‌కు నివేధిక అందించారన్నారు. మళ్లీ ఈ నెల 21న రెండోసారి పీఆర్ అధికారులు సర్వే చేపట్టి నివేదించనున్నట్టు వెల్లడించారన్నారు. గత ఏడేళ్ల నుంచి సర్వేలతో ఇలా కాలయాపన చేస్తున్నారే తప్ప నిధులు మంజూరు చేసి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవడం లేదంటూ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్లగా రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఉపాధి హమీ పథకం ద్వారా మెటీరియల్ కాంపొనెంట్ కింద నిధులు మంజూరు చేసి త్వరతగతిన రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ నెలాఖరులోగా స్పందించకుంటే ఈ నెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రోడ్డు సమస్యలపై గిరిజనులతో డోలి యాత్ర నిర్వహిస్తామని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.గోవిందరావు, మండల కార్యదర్శి వాసు తదితరులు హెచ్చరించారు.

104 మందికి నేత్ర వైద్య పరీక్షలు



నేత్ర పరీక్షలు చేస్తున్న వైద్యులు

రావికమతం, సెప్టెంబరు 22 : మండలంలోని కొత్తకోటలో శనివారం స్థానిక కేదారిశెట్టి వారి బిల్డింగ్ వద్ద వాసవీ క్లబ్ న్యూ ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. విశాఖకు చెందిన శంకర్ ఫౌండేషన్ ఆప్తాలమిక్ ఆఫీసర్ జాన్ శిబిరానికి ఆధ్వర్యంలో 104 మందికి నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 58 మందికి శ్రస్త చికిత్సలు అవసరంగా గుర్తించారు. వీరందరిని శంకర్ ఫౌండేషన్ ఆస్పత్రి (విశాఖ)కి తరలించి శస్త్రచికిత్సలు చేయనున్నట్టు క్యాంప్ కో-ఆర్డినేటర్ అరుణ్ కుమార్ తెలిపారు.

లింగంపేటలో వేలాడుతున్న విద్యుత్ తీగలు

ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని గ్రామస్థుల ఆందోళన



చేతికి అందుతున్న తీగను చూపుతున్న గామస్థుడు

కృష్ణాదేవిపేట, సెప్టెంబర్ 22 : గొలుగొండ మండలం లింగంపేటలో విద్యుత్ వైర్లు ఇళ్ళ మందు చేతులకు అందేలా వేలాడుతున్నాయి. దీంతో రాకపోకలు సాగించే గ్రామస్థులు భయాందోళనలకు లోనవుతున్నారు. ఈ విషయమై పలుమార్లు విద్యుత్ శాఖాధికారులకు ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. ఏ వైరే తగిలి ఎప్పుడు ప్రమాదం సంభవిస్తుందోనని ఆందోళనగా ఉంటోందని అంటున్నారు. కొన్నిసార్లు విద్యుత్ స్తంభం నుంచి నిప్పులు కూడా ఎగజిమ్ముతుంటాయని చెబుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తీగలు సరి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

'పొలం పిలుస్తోంది' పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బండారు, ఇతర నేతలు

దేవరాపల్లి, సెప్టెంబరు 22 : వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. ఈ క్రమంలో రైతులు, వ్యవసాయ శాఖ అధికారుల మధ్య సమన్వయం కుదిర్చేందుకు 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన గోడ పత్రికను ఆదివారం విడుదల చేశారు. ప్రతి మంగళవారం, బుధవారం శాస్త్రవేత్తలతో కూడిన వ్యవసాయశాఖ రైతులతో పొలంబడి నిర్వహిస్తుందన్నారు. వ్యవసాయశాఖ ఏడీ రవీంద్రనాథ్, మాజీ ఎమ్మెల్యే రామానాయుడు, పైలా ప్రసాదరావు, మాజీ ఎంపీపీ భాస్కరరావు, చిటిమిరెడ్డి సూర్యనారాయణ వ్యవసాయ శాఖ అధికారి కాంతమ్మ, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాదేవిపేట, దేవరాపల్లిలో వర్షం



ఏఎల్ పురంలో కురుస్తున్న వర్షం

కృష్ణాదేవిపేట, సెప్టెంబరు 22 : గొలుగొండ మండలంలో గల ఏఎల్‌పురం, కొంగశింగి, సీహెచ్ నాగాపురం, పల్లావూరు, పాతకృష్ణాదేవిపేట, చోద్యం, లింగంపేట తదితర గ్రామాల్లో ఆదివారం సాయంత్ర భారీ వర్షం పడింది. దీంతో గత కొంతకాలంగా ఎండతో అల్లాడుతున్న ప్రజలకు కొంతమేరకు ఉపశమనం పొందారు. ఈ వర్షంతో రైతులు వ్యవసాయపనులకు అనుకూలంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

దేవరాపల్లి : మండలంలో ఆదివారం ఉదయం నుంచి భానుడి భగభగలకు అల్లాడిపోయిన మండల ప్రజలకు రాత్రి కురిసిన కుండ పోత వర్షం ఉపశమనం కలిగించింది. ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. ఈ వర్షం వరి, సరుగుడు, కూరగాయల పంటలకు మేలు చేకూర్చిందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

మాడుగులను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



దేవరాపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు, తదితరులు

దేవరాపల్లి, సెప్టెంబరు 22 : అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం ద్వారా మాడుగులను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామనని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. మండలంలోని నృసింహ గజపతినగరం, వేచలం గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్నారు. సర్పంచ్ చిరికి లక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్.గజపతినగరాన్ని ఆదర్శంగా రూపొందించేందుకు కృషి చేస్తానన్నారు. తొలివిడతగా కె.కోటపాడు-వాకపల్లి వరకు 80 అడుగుల రోడ్డు చేపట్టనున్నట్టు చెప్పారు. జలాశయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. రైవాడ నీరు రైతులకు అందేలా చర్యలు తీసుకుంటానన్నారు. అనంతరం వేచలంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో తక్షణ అభివృద్ధికి రూ.30 లక్షలు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, పైలా ప్రసాదరావు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు సూర్యనారాయణ, రెడ్డి బలరాం, మండల ప్రత్యేకాధికారి రవీంద్రనాథ్, తహసీల్దార్ లక్ష్మి, ఎంపీడీవో చంద్రశేఖరు,ఏవో ఎల్వై కాంతమ్మ, పలువురు కూటమి పార్టీల నేతలు పాల్గొన్నారు.



రావికమతం : కరపత్రం ప్రదర్శిస్తున్న ఎమ్మెల్యే రాజు

ఇది ప్రజల ప్రభుత్వం

– చోడవరం ఎమ్మెల్యే రాజు

రావికమతం : ఆర్థిక పరిస్థితిని మెరుగు పరిచేలా కృషి చేస్తున్న కూటమి సర్కారుది 'మంచి ప్రభుత్వం' అంటూ ప్రజలు కొనియాడుతున్నారని ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు అన్నారు. రావికమతం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎన్నికల హమీలను నెరవేస్తుస్తామన్నారు. రానున్న నాలుగున్నర ఏళ్ళలో 'ఉపాధి' నిధులతో గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. బీఎన్ రోడ్డు దుస్థితిని తాను స్వయంగా పర్యవేక్షించానన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, రావికమలంలో 30 పడకల ఆస్పత్రి వంటి ప్రధాన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ కన్వీనర్ కె.రమణమూర్తి, బీజేపీ స్టేట్ కౌన్సిల్ గల్లా రాజేశ్వరావు, టీడీపీ సీనియర్ నాయకులు గంజి సూర్యనారాయణ ,మోదునాయుడు, వి.నాగేశ్వరావులు కోట గోవిందరావు, జనసేన నాయకులు ఎం.నాయుడు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గ్రామాల్లో 'ఇది మంచి ప్రభుత్వం'



బుచ్చెయ్యపేట : కూటమి నేతల ప్రచారం

కె.కోటపాడు, సెప్టెంబరు 22 : వంద రోజులు పాలనలో భాగంగా 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్వహించారు. ఆదివారం కె.సంతపాలెంలో ఎంపీడీవో ఎస్.అప్పలరాజు ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. వంద రోజుల్లో ప్రభుత్వం నిర్వహించిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. అనంతరం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ నెల 23న మాడుగులలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో కోరారు.



కె.కోటపాడు : ర్యాలీ నిర్వహిస్తున్న కూటమి నేతలు

బుచ్చెయ్యపేట : ఏపీలో జనరంజక పాలన సీఎం చంద్రబాబుకే సాధ్యమని ఎల్బీపీ అ గ్రహారం మాజీ సర్పంచ్ తమరాన దాసు అన్నారు. ఆయన ఆదివారం 'ఇది మంచి ప్రభుత్వం' స్టిక్కర్లను ఇంటింటికి వెళ్లి అతికించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని దాసు అన్నారు.

టీడీపీ నేత అచ్చిరాజుకు స్పీకర్ అయ్యన్న పరామర్శ



అచ్చిరాజు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొంటున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

నాతవరం, సెప్టెంబరు 22 : నర్సీపట్నం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లాలం అచ్చిరాజును ఆదివారం వెన్నలపాలెం గ్రామంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకున్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి లాలం అచ్చిరాజు నాతవరం మండలంలో టీడీపీ బలోపేతానికి కృషి చేశారని అచ్చిరాజు త్వరగా కోలుకోవాలని అయ్యన్నపాత్రుడు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కరక సత్యనారాయణ, టీడీపీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై గోతులు.. తరచూ ప్రమాదాలు



తుని-నర్సీపట్నం రూట్‌లో శృంగవరం వద్ద రోడ్డు దుస్థితి

నాతవరం, సెప్టెంబరు 22 : మండలంలోని తుని-నర్సీపట్నం రూట్లో శృంగవరం దగ్గర్లో ఆర్ అండ్ బీ రోడ్డు గోతులు పడడంతో తరచూ రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఎన్నాళ్ల నుంచో ఈ దుస్థితి నెలకొని ఉన్నా, ఆర్ అండ్ బీ అధికారులు పట్టించుకోవడం లేదంటూ స్థానికులు, వాహనదారులు మండిపడుతున్నారు. ఈ మార్గంలో రోజూ వందలాది వాహనాలు తిరుగుతుంటాయి. అలాగే ఈ ప్రాంతం నుంచి తుని రైల్వేస్టేషన్‌కు రాకపోకలు సాగిస్తుంటారు. అయితే ఈ రూట్‌లో కొత్తగా ప్రయాణం చేసే వారికి దగ్గరకు వచ్చే వరకు ఇక్కడ రోడ్డు మధ్యలో గోతులు ఉన్న విషయం తెలియక ప్రమాదాలకు గురవుతున్నారు. ఇలాంటి ప్రమాదాలు ఇక్కడ సర్వసాధారణమైపోయాయి. అయినప్పటికీ రోడ్డుకు మరమ్మతు సంగతి అటుంచితే కనీసం ఇక్కడ హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయకపోవడం అధికారులు నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోందని ప్రయాణికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తుని-నర్సీపట్నం రూట్లో శృంగవరం సమీపంలో ఏర్పడిన గోతులను పూడ్చాలని కోరుతున్నారు.

4వ రోజూ కొనసాగిన ధర్నా

బుచ్చెయ్యపేట, సెప్టెంబరు 22 : రాజాం విద్యుత్ సబ్ స్టేషన్‌లో షిఫ్ట్ ఆపరేటర్‌గా స్థానికేతరుడి నియామకాన్ని నిరసిస్తూ, గత షిఫ్ట్ ఆపరేటర్ భార్య రామలక్ష్మి చేస్తున్న ధర్నా కార్యక్రమం ఆదివారానికి నాలుగవ రోజుకు చేరింది. రామలక్ష్మి భర్త రొంగలి నర్సంగరావు పదేళ్లగా షిఫ్ట్ ఆపరేటర్‌గా పని చేశాడు. అనారోగ్యంతో చనిపోవడంతో ఏర్పడిన ఖాళీలో రావికమతం మండలం దొండపూడి గ్రామానికి చెందిన వ్యక్తిని నియమించారు. దీంతో అతడి నియమాకాన్ని రామలక్ష్మి, కుటుంబ సభ్యులు వ్యతిరేకిస్తూ ధర్నా చేస్తున్న విషయం విధితమే.

రోడ్ల అంచున ప్రమాదం

▸ చిన్న వర్షం వచ్చినా బురదమయంగా మారుతున్న రహదారులు



రోడ్డుకు ఇరువైపులా బురదమయంగా ఉన్న రోడ్డు

మాడుగుల రూరల్, సెప్టెంబరు 22 : మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే తారురోడ్లు గోతులయమంగా తయారయ్యాయి. గత కొన్నేళ్లుగా ఎలాంటి మరమ్మతులు చేపట్టకపోవడంతో రోడ్డు చివరలు అధ్వానంగా మారి చిన్నపాటి వర్షం వచ్చినా బురదమయంగా తయారవుతున్నాయి. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారిం ది. వర్షాలు పడితే గోతుల్లో వర్షం నీరు చేరుతోంది. ఘాట్‌రోడ్డు జంక్షన్ నుంచి కింతలి వెళ్లే రోడ్డు మార్గంలో వాడపాడు, జంపెన, గాదిరాయి గ్రామాల వద్ద రోడ్డు అంచులు పక్కనున్న మట్టి పెద్ద పెద్ద లారీలు రాకపోకలకు దిగబడిపోయి బాటలా తయారై పంట కాలువలను తలపిస్తోంది. దీంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు తప్పుకుని వెళ్లడం ఇబ్బందిగా మారుతోంది. ద్విచక్ర వాహనదారులు, ఆటోవాళ్లు రోడ్డు అంచులు వద్ద మరింత ఇబ్బంది పడుతున్నారు. అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాలు బారిన పడాల్సిందేనని ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా.. రాత్రి సమయాల్లో మరింత ఇబ్బందికరంగా ఉందని వాపోతున్నారు. కాగా చాలా చోట్ల గోతులు, కోతకు గురైన రోడ్డు అంచులను గుర్తించక ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి పడిపోవడంతో గాయాలకు గురవుతున్న సంఘటనలు ఉంటున్నాయి. ఇప్పటికైనా పాలకులు, అధికారులు చొరవ తీసుకుని సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

16 మంది తహసీల్దార్లకు పోస్టింగ్స్

విశాఖపట్నం, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి విశాఖ జిల్లాలో 16 మంది తహసీల్దార్లను బదిలీ చేస్తూ కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ ఆదివారం రాత్రి ఉత్తర్వులు విడుదల చేశారు. పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాల నుంచి వచ్చిన ముగ్గురు, అల్లూరి సీతారామరాజు జిల్లాలో పనిచేస్తున్న మరో ముగ్గురికి విశాఖలో పోస్టింగ్స్ ఇచ్చారు. విశాఖ నుంచి ముగ్గురిని అనకాపల్లికి, అనకాపల్లి జిల్లా నుంచి ఇద్దరిని అల్లూరిసీతారామరాజు జిల్లాకు పంపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరేట్ ఏవో ఎంబీ అప్పారావును విశాఖ కలెక్టరేట్‌లో మెజిస్టీరియల్ సెక్షన్ సూపరింటెండెంట్‌గా, జి.మాడుగుల తహసీల్దారు పి.లచ్చాపాత్రుడును మహారాణిపేట తహసీల్దారుగా, డుంబ్రిగుడ, అరకు తహసీల్దార్లు నాగమ్మ, ఎ.వేణుగోపాల్‌ను అనకాపల్లి జిల్లాకు బదిలీచేశారు. అనకాపల్లి జిల్లా ఎలమంచిలి తహసీల్దారు ఎస్.రాణి అమ్మాజిని విశాఖ కలెక్టరేట్ భూ పరిరక్షణ ప్రత్యేక తహసీల్దారుగా, కోటవురట్ల తహసీల్దారు కె.జానకమ్మను విశాఖ ఆర్డీవో కార్యాలయం ఏవోగా నియమించి, అక్కడ ఉన్న కె.రమాదేవిని అనకాపల్లి జిల్లాకు కేటాయించారు. పార్వతీపురం మన్యం జిల్లా నుంచి వచ్చిన డి.రవిని కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్‌గా బదిలీచేసి అక్కడ పనిచేస్తున్న కె.జయను విజయనగరం జిల్లాకు బదిలీ చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా నుంచి వచ్చిన తహసీల్దారు ఎం.భుజంగరావును ములగాడ తహసీల్దారుగా నియమించి, అక్కడ ఉన్న జె.తారకేశ్వరిని జీవీఎంసీ ఎస్టేట్ ఆఫీసర్‌గా, శ్రీకాకుళం జిల్లా నుంచి వచ్చిన పి.అమలను పెదగంట్యాడ తహసీల్దారుగా నియమించారు. అక్కడి తహసీల్దార్ ఎల్.రామారావును అనకాపల్లి జిల్లాకు బదిలీ చేశారు. విశాఖ కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్లుగా గతంలో పోస్టింగ్స్ పొందిన ఎ.శ్రీనివాసరావును అనకాపల్లి, వి.శ్యాంకుమార్‌ను అల్లూరి సీతారామరాజు జిల్లాకు బదిలీ చేశారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట, మాకవరపాలెం తహసీల్దార్లు కె.జయప్రకాష్, ఎంవీవీ.ప్రసాద్‌ను అల్లూరి సీతారామరాజు జిల్లాకు బదిలీ చేశారు. అల్లూరి, అనకాపల్లి జిల్లాకు కేటాయించిన తహసీల్దార్లకు సంబంధిత జిల్లా కలెక్టర్లు పోస్టింగ్స్ ఇవ్వనున్నారు. విశాఖ జిల్లాలో డిప్యూటీ తహసీల్దార్లు, ఇతర ఉద్యోగుల బదిలీ ఉత్తర్వులపై కలెక్టర్ సంతకం చేసినా వివరాలు వెల్లడి కాలేదు.

ఏయూలో డిజీ లాకర్

... 5వ పేజీ తరువాయి

అకౌంట్స్‌ను ఓపెన్ చేయాలంటే ఓటీపీ ఎంటర్ చేయాలి. ఓటీపీ ఎంటర్ చేయగానే విద్యార్థులు తమకు కేటాయించిన ఏబీసీ అకౌంట్స్‌లో సర్టిఫికెట్లను చూసుకోవచ్చు. ఇందులో ఒరిజినల్ డిగ్రీ పట్టాలు, మార్కుల జాబితాలు, ఇతర సర్టిఫికెట్లు ఉంటాయి. వాటిని విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకోవడంతో పాటు ఇంటర్వ్యూలకు వెళ్లినప్పుడు నేరుగా అకౌంట్ లాగిన్ ద్వారా అధికారులకు చూపించవచ్చు.

విద్యార్థులు ఒక కాలేజీ, వర్సిటీ నుంచి మరో కాలేజీ, వర్సిటీకి వెళ్లినప్పుడు కూడా క్రెడిట్స్‌ను బదిలీచేసుకునే వెసులుబాటు ఉంటుంది. సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు వర్సిటీల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా డిజి లాకర్‌లోనే అందుబాటులో ఉంచుతామని అధికారులు వెల్లడించారు. ఈ ప్రక్రియ పూర్తయిన తరువాత విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఏయూ ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ శశిభూషణరావు వెల్లడించారు.

బదిలీల జాతర

... 5వ పేజీ తరువాయి

పని చేస్తున్న రోహన్‌కుమార్ పెదగంట్యాడ, విజయనగరం జిల్లా చిట్స్‌లో పని చేస్తున్న కీర్తి ప్రియ పెందుర్తి, శ్రీకాకుళం ఆడిట్‌లో పనిచేస్తున్న లక్ష్మీనారాయణ గోపాలపట్నం బదిలీ కోరుకున్నారు. వచ్చే ఏడాది మార్చి 31లోగా పదవీ విరమణ చేయనున్న సబ్ రిజిస్ట్రా ర్లను బదిలీ చేయవద్దని ప్రభుత్వం సూచించడంతో ఆనం దపురంలోని ఆనంద్‌కుమార్‌ను అక్కడే కొనసాగించారు. యూనియన్‌లో రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా పనిచేస్తున్న ద్వారకానగర్ సబ్ రిజిస్ట్రార్ డీవీ నారాయణ ఆ కోటాలో అక్కడే కొనసాగడానికి అనుమతించారు. గోపాలపట్నంలో పనిచేస్తున్న మాధవిని అనకాపల్లి జాయింట్-1గా, విజయన గరంలో జాయింట్-1గా పనిచేస్తున్న నిరంజన్‌ను అనకాపల్లిలోని జాయింట్-2 సబ్ రిజిస్ట్రార్‌గా నియమించారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో పనిచేస్తున్న కమలకు నర్సీపట్నం, ఎలమంచిలిలో పనిచేస్తున్న అప్పారావుకు లంకెలపాలెం, మధురవాడలో పనిచేస్తున్న మోహన్‌రావుకు పార్వతీపురం, నక్కపల్లిలో పని చేస్తున్న జిలానీ బేగం సబ్బవరం బదిలీ అయ్యారు. పాలకొండ నుంచి సీహెచ్ఎన్ మూర్తిని కె.కోటపాడుకు, అసైన్డ్ ల్యాండ్ వివాదంలో సస్పెన్షన్‌కు గురై కోర్టు ఆదేశాలతో భీమిలిలో విధుల్లో చేరిన సబ్ రిజిస్ట్రార్ తులసీ దాస్ రణస్థలం వెళ్లారు.

కేజేపురం ఎస్సీ కాలనీలో లోఓల్టేజీ సమస్య

మాడుగుల రూరల్, సెప్టెంబరు 22 : మండలంలోని కేజేపురం గ్రామంలోని ఎస్సీ కాలనీ పరిసర ప్రాంతంలో విద్యుత్ సమస్యలు ఇబ్బంది పెడుతున్నారు. ఈ ప్రాంతంలో సుమారు 120 వరకు విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. అయితే ప్రస్తుతం 15కేవీట్రాన్స్‌ఫార్మర్ కెపాసిటీ తక్కువగా ఉండడంతో ఓల్టేజీ సమస్య ఉత్పన్నమవుతున్నదని, అర్ధరాత్రి సమయాల్లో ట్రిప్ అవుతున్నందున విద్యుత్ సరఫరా నిలిచిపోతున్నదని ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చెబుతున్నారు. ఎక్కువ కెపాసిటీ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తే ఓల్టేజీ సమస్య తీరడంతో పాటు విద్యుత్ సరఫరా సమస్యకు పరిష్కారం కలుగుతుందని చెబుతున్నారు. దీనిపై స్థానిక లైన్‌మన్ సోంబాబుని వివరణ కోరగా ట్రాన్స్‌ఫార్మర్ కెపాసిటీ తక్కువ ఉన్నందున సమస్య వస్తుందని ఎక్కువ కెపాసిటీ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తే సమస్య తీరుతుందని ఈ విషయంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు.

సంక్షిప్తంగా..

స్వచ్ఛభారత్‌కు ఎస్ఎస్ఎస్ యూనిట్ల ఎంపిక

చోడవరం, సెప్టెంబరు 22 : కేంద్ర యువజన సర్వీసుల శాఖ ఆదేశాల మేరకు ఆంధ్రా యూనివర్సిటీ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని మూడు ఎన్ఎస్ఎస్ యూనిట్లను స్వచ్ఛ భారత్ కార్యక్రమాల అమలుకు ఎంపిక చేసినట్టు కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మూడు యూనిట్లకు చెందిన విద్యార్థులంతా మండలంలోని గ్రామాలతో పాటు, విశాఖ నగరంలో కూడా నిర్వహించే స్వచ్ఛ భారత్‌లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవోలు మాల్యాద్రి, రత్నభారతిపాల్గొన్నారు.

బాలికల వసతిగృహంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

▸ ఎంఈవో జాన్ ప్రసాద్



రోలుగుంట, సెప్టెంబరు 22 : మండలంలోని జె.నాయుడు పాలెంలో జడ్పీ ఉన్నత పాఠశాల బాలికల(టైపు ఫోర్) కోసం ఏర్పాటు చేసిన కేజీబీవీ బాలికల వసతిగృహంలో ప్రవేశాల కోసం ఈ నెల 30లోగా దరఖాస్తు చేసుకోవాని ఎంఈవో జాన్ ప్రసాద్ తెలిపారు జడ్పీ పాఠశాలకు అనుబంధంగా ప్రభుత్వం నూతనంగా హాస్టల్‌ను మంజూరు చేసిందన్నారు. 2024-25 ఏడాదికి సంబంధించి 9 నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న బాలికలు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. హైస్కూల్‌లో చదువుకుంటున్న స్థానికేతర బాలికలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎంఈవో పేర్కొన్నారు. అనాథలు, సెమీ-అనాథలు, బెంచ్‌మార్కు వైకల్యాలు, డ్రాపౌట్స్‌లు ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. అర్హత కలిగిన బాలికలు తమ దరఖాస్తులను రోలుగుంట ఎంఈవో కార్యాలయం లేదా జె.నాయుడుపాలెం జడ్పీ పాఠశాలలో హెచ్ఎంకు దరఖాస్తులు అందించాలని కోరారు. అక్టోబరు 1 నుంచి అడ్మిషన్లు ప్రారంభమవుతాయని తెలిపారు.

బాధితుడికి ఆర్థిక సహాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న అమ్మాజీ

కె.కోటపాడు, సెప్టెంబరు 22 : ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి విశాఖపట్నం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రెల్లివీధికి చెందిన సీహెచ్ అప్పారావుకు రూ.ఐదు వేల ఆర్థిక సహాయాన్ని బీజేపీ స్థానిక నాయకురాలు పైలా అమ్మాజీ ఆదివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో కుల పెద్దలు వడ్డాది కోటేశ్వరరావు, వడ్డాది సింహాచలం, యర్రంశెట్టి గురయ్య, భూపతి గంగరాజు, భూపతి అప్పలరాజు పాల్గొన్నారు.

మామిడిపల్లి గ్రామస్థుల శ్రమదానం



రోడ్డుకు ఇరువైపులా తుప్పలు తొలగిస్తున్న దృశ్యం

దేవరాపల్లి, సెప్టెంబరు 22 : మండలంలోని తారువ బ్రిడ్జి నుంచి మామిడిపల్లి వేచలం గ్రామం వరకు ఆర్ అండ్ బీ రోడ్డు పక్క పేరుకు పోయిన తుప్పలనుమామిడిపల్లి గ్రామస్థులు ఆదివారం తొలగించారు. ఎక్కువగా రోడ్డు మలుపులు ఉండడంతో తుప్పలు పెరిగి ప్రమాదాలు సంభవిస్తున్నాయి. దీంతో ఈ తుప్పలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టినట్టు గ్రామస్థులు తెలిపారు. సుమారు 3 కిలోమీటర్లు మేర తుప్పలను తొలగించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్రి సత్యం, రాజినాయుడు, లెక్కల సత్యనారాయణ, చల్లామహేష్ తదితరులు పాల్గొన్నారు.

గిడుతూరులో తాగునీటి కష్టాలు

▸ పూర్తిస్థాయిలో పని చేయని నీటి పథకం

▸ మూడురోజులకు ఒకసారి తాగునీరు సరఫరా



అరకొరగా పని చేస్తున్న నీటి పథకం

మాకవరపాలెం, సెప్టెంబరు 22 : మండలంలోని గిడుతూరులో మూడు రోజులకు ఒకసారి తాగునీరు సరఫరా అవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సమీపంలో ఉన్న వరహానదిలో టీడీపీ ప్రభుత్వహ యాం లో రూ.10 కోట్లతో భారీ తాగునీటి ప్రాజెక్టు నిర్మాణంచేపట్టారు. దీని ద్వారా సీతన్నఅగ్రహారంలో ఉన్న నీటి పంపుహౌస్‌కు నీటిని పంపించి, అక్కడ నుంచి సుమారు 14 గ్రామాలకు తాగునీరు సరఫరా చేసేవారు. అయితే గిడుతూరులో భారీ తాగునీటి ప్రాజెక్టు ఉన్నప్పటికీ మూడు రోజులకు ఒక్కసారి మాత్రమే కొళాయిల నుంచి తాగునీరు అందుతోందని స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.పంపుహౌస్ నుంచి తాగునీరు తిరిగి మళ్లీ గిడుతూరు అసమతుల్యంగా వస్తోందని, దీంతో ఇక్కడ సక్రమంగా తాగునీరు అందటంలేదని వారు పేర్కొంటున్నారు. కొళాయిల నుంచి తాగునీరు అందక చేతి బోర్లపై ఆధార పడాల్సిన పరిస్థితి ఎదురవుతోందని వాపోతున్నారు. ఈ సమస్యపై అధికారులకు పలు మార్లు పిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని అంటున్నారు. ఇప్పటికైనా ప్రజాపతినిధులు, అధికారులు స్పందించి తమ గ్రామానికి సక్రమంగా తాగునీరు అందేలా చర్య లు తీసుకోవాలని గిడుతూరు గ్రామస్థులు కోరుతున్నారు.